ఫోర్జరీ కేసులో జీడబ్ల్యుఎంసీ కమిషనర్ సీసీ అరెస్టు

- సంతకాలు మార్చి రూ.2.31 కోట్లు స్వాహా



నవతెలంగాణ-మట్టెవాడ

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్లో ఫోర్జరీ సంతకాల కేసు శుక్రవారం కలకలం రేపింది. అప్పటి జీడబ్ల్యుఎంసీ కమిషనర్ పమేళాసత్పతి సంతకం ఫోర్జరీ చేసి కోట్ల రూపాయలు స్వాహా చేసినట్లు డిప్యూటీ కమిషనర్ ఎం.విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీసీ అన్వేష్‌ను మట్టెవాడ పోలీసులుఅరెస్ట్ చేసి విచారిస్తున్నారు. ఈ ఫోర్జరీ కేసులో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే విషయంపై పోలీసులు కూపీలాగుతున్నారు. గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్‌లో రూ.2.31 కోట్లు గోల్‌మాలైనట్లు ఫిర్యాదులో పేర్కొనడం గమనార్హం. జీడబ్ల్యూఎంసీ నుండి వచ్చిన ఫిర్యాదు మేరకు సీసీ అన్వేష్‌ని కస్టడీలోకి తీసుకొని, మోసం, సంతకాల ఫోర్జరీ కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని విచారణ ముగిసిన అనంతరం పూర్తి వివరాలు తెలియజేస్తామని మట్టెవాడ సీఐ ఎస్.వెంకటేశ్వర్లు తెలియజేశారు.

నవతెలంగాణ 1
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శనివారం | సెప్టెంబర్ 30, 2023 | www.navatelangana.com

రైతులకు లేగదూడల పంపిణీ



నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని పిట్టకాయాలబోడు తండా గ్రామం శివారు మత్తడి తండాలో మంజునాథ గోశాల ఆధ్వర్యంలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా పదిమంది రైతులకు ఉచితంగా 20 కోడెదూడలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ దేశానికి,రాష్ట్రానికి రైతు వెన్నెముక అని, వ్యవసాయ రంగంలో రైతును ఆదుకోవడం, భరోసా కల్పించడం రైతుకు పశు సంపదను అందించడం కంటే గొప్ప సంపదలేదన్నారు. రైతులు గోవులను పెంచడంతో వచ్చే పేడ,మూత్రం ద్వారా సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించుకుని అధికమైన దిగుబడులు పొందవచ్చున్నారు. రసాయనిక మందుల వాడడం వలన భూమి సారవంతం దెబ్బతిని రానున్న భవిష్యత్ తరాలకు విషపూరితమైన నేలను అందించిన వారమవుతామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరవింద్, దుర్గం రోజా, వెంకన్న, రైతులు పాల్గొన్నారు.

నేడు మంత్రి నిరంజన్ రెడ్డి రాక

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం జరుగుతున్న వజ్రోత్సవ ప్రారంభోత్సవానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి హాజరు కానున్నారు. వరంగల్‌పాత గ్రేయిన్ మార్కెట్‌లోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో సాయంత్రం జరిగే ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి హాజరవుతున్నారు.

కేవైసీకి చివరి తేది ప్రకటించ లేదు

నవతెలంగాణ-పర్వతగిరి

రేషన్‌కార్డులో పేరు ఉన్న ప్రతీ ఒక్కరూ కొత్తగా మళ్లీ వేలిముద్రలు నమోదు చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఈ నేపథ్యంలో కేవైసీకి ఎలాంటి చివరి తేది ప్రకటించలేదని తహసీల్దార్ టి.వెంకటస్వామి తెలిపారు. 'నవతెలంగాణ' శుక్రవారం ఆయనను వివరణ కోరగా ఈ అంశంపై మండలంలోని ఆయా గ్రామాల రేషన్ డీలర్లకు ఇప్పటికే సూచనలు చేశామని వేలి ముద్రలు రానివారు ఆధార్ కేంద్రాలకు వెళ్లి సరిచేసుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు మాత్రం ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదని, ఏ ఒక్కరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు.

6న మంత్రి కేటీఆర్ రాక



నవతెలంగాణ-మట్టెవాడ

అక్టోబర్6న ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పలు అభివద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయనున్నారు. సంక్షేమ సమావేశసభలో పాల్గొని మాట్లాడనున్నారు. ఈమేరకు ఏర్పాట్లను పురస్కరించుకుని శుక్రవారం ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్ స్థలన్ని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పరిశీలించారు.అధికారులకు స్థానిక నాయకులకు పలు సూచనలు చేశారు. ఆయనతోపాటు స్థానిక కార్పొరేటర్లు బైరబోయిన ఉమాదామోదర్ యాదవ్,భోగి సువర్ణ సురేష్. వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఉన్నారు.

ఉపాధి కూలీలకు అవగాహన సదస్సు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద సర్పంచ్ చింతపట్ల మాలతిసోమేశ్వర్ రావు అధ్యక్షతన ప్రతీ నెల చివరి శుక్రవారం జరిగే లేబర్ దివాస్ కార్యక్రమంలో భాగంగా ఉపాధికూలీలకు అవగాహన కల్పించారు.ఉపాధి కూలీలకు సౌకర్యాలు,హక్కులు,పనితీరు,ఎదుర్కుంటున్న సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పన తదితరఅంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘు, ఈసీ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ లింగమూర్తి, ఉపాధి హామీ మేట్లు, కూలీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత హి సేవలో భాగస్వాములు కావాలి



నవతెలంగాణ-మట్టెవాడ

ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్క రూ విధిగా పాల్గొని తమ ప్రాంతా లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. శుక్రవారం డివిజ న్లోని కరీమాబాద్ రామస్వామి టెంపుల్ వద్ద జరిగిన స్వచ్ఛతఃహై సేవా కార్యక్రమాన్ని కార్పొరేటర్ మరుపల్ల రవి ప్రారంభించి మాట్లాడుతూ ప చ్చదనంతో నిండి ఉండి పరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజ లందరూ ఆరోగ్యంగా జీవించగలుగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మహానగరపాలక సంస్థ సూపర్వైజర్ మాదాసు సాంబయ్య, ఇన్స్పెక్టర్ వెంకన్న, టీచర్ శోభారాణి, సిఓ సునీత, మరుపల్ల గౌతం, వంగరి సురే ష్, చీర రమేష్, అర్‌పిలు, అంగన్వాడీ టీచర్స్, జవాన్లు, సతీష్, ప్రశాంత్, ఓబీలు పొదుపు గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

తపాలశాఖ ఆధ్వర్యంలో మేరామిట్టి-మేరాదేశ్



నవతెలంగాణ-పర్వతగిరి

అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ, తపాల శాఖ ఆధ్వ ర్యంలో మేరా మిట్టి- మేరా దేశ్ కా ర్యక్రమంలో భాగంగా మండలం లోని కొంకపాక, చౌటపల్లి గ్రామం లో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం తపాలశాఖ ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్ర సహకారంతో అమరవీరుల త్యాగాలకు గుర్తుగా మేరా మిట్టి-మేరాదేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమ రవీరులైన దాస్యం ఆళ్వారు, దాస్యం రంగయ్య, దాస్యం తిరుపతయ్య, రాయబారపులక్ష్మీపతి,పిల్లలమర్రి వెంకటేశం, అల్లాడి రామయ్య, బోయినపల్లి వెంకటరామయ్య, బోయినపల్లి ఎల్లయ్య మరియు పాకాల రామయ్యల కుటుంబ సభ్యులతో ఈ మేరా మిట్టి- మేరాదేశ్ కార్యక్రమం మేళాతాళాలతో అట్టహాసంగా మట్టి కా నమన్ వీరోన్ కా వందన్, అమత కలశయాత్ర కొంకపాకలో చేపట్టారు. ఈ యాత్రలో సర్పంచ్ వర్కాల రమేష్, ఎంపీటీసీ మోహన్‌రావు, సర్పంచ్, ఎస్‌పీఎం డి.మురళీకృష్ణ, పర్వతగిరి, ఎస్‌ఓ జె.వేణుగోపాల్, కొంకపాక బీపీఎం ఎండి.నసీరుద్దీన్, పర్వతగిరి ఉపతపాల కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నట్లు తపాల శాఖ ఇన్‌స్పెక్టర్ వరంగల్ నార్త్ సబ్ డివిజన్ ఎస్ రమేష్ తెలిపారు.

ఐటీఐతో ఉపాధి అవకాశాలు



నవతెలంగాణ-డెస్క్

ఐటిఐ పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్నాయని ఆర్‌డిడి, రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ సీతారా ములు అన్నారు. కాజీపేట పట్టణ కేంద్రంలోని విక్టరీ ఐటీఐ కళాశాల నందు శుక్రవారం స్నాతకోత్సవ వేడుకలు నిర్వహించారు. రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ సీతా రాములు హాజరై కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిఐ 2021-23 సంవత్స రంలో చదివి ఆల్‌ఇండియా ట్రేడ్‌టెస్ట్ పాసైన విద్యార్థులకు విక్టరీ ఐటిఐ ప్రిన్సిపాల్ పుల్ల కుమార్ అధ్యక్షతన స్నాత కోత్సవ వేడుకలు నిర్వహించి సర్టిఫికెట్లు అందించామని అన్నారు. ఐటీఐ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్నాయని విద్యార్థులు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు రామోజు సుధీర్‌కుమార్, రామోజీ శిరీష్‌కుమార్, కళాశాల సిబ్బంది ప్రమోద్, ప్రశాంత్, వినయ్, సుమతి తదితరులు పాల్గొన్నారు.

నేడు పత్తిపాకలో పౌరహక్కుల గ్రామసభ

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని పత్తిపాకలో గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవ గ్రామసభ నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రాజ్‌కుమార్ తెలిపారు. పత్తిపాక గ్రామంలో లావుడ్యా తండా ఎస్టీ కాలనీలో అంటరానితనం, తదితర అంశాలపై గ్రామసభ జరుగుతుందన్నారు. ఆయా శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

భాషాప్రయుక్త రాష్ట్రాల సూత్రంపై దాడిచేస్తున్న కేంద్రం

- శిక్షణ తరగతుల్లో సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్.రంగయ్య

నవతెలంగాణ-మట్టెవాడ

దేశంలోని రాష్ట్రాలు పరిపాలన సౌలభ్యం ఆధారంగా చిన్న రాష్ట్రాలను సమర్థించే బీజేపీ నేతత్వంలోని ప్రభుత్వం భాషాప్రయుక్త రాష్ట్రాల సూత్రంపై తాజాగా దాడి చేస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి చింతమళ్ళ రంగయ్య, రంగశాయి పేట ఏరియా కార్యదర్శి మాలోత్ సాగర్‌లు అన్నారు. సీపీఎం రంగశాయిపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకులు, ఏరియాశాఖ కార్యదర్శిలకు రెండురోజుల రాజకీయ శిక్షణ తరగతులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మొదటి సెషన్ శిక్షణ తరగతికి ప్రిన్సి పాల్‌గా తాటికాయల రత్నం వ్యవహ రించగా మలోత్ సాగర్ ముఖ్య అతిథి గా ప్రసంగించారు. రెండవ సెషన్‌కి ప్రి న్సిపాల్‌గా మాలోతు సాగర్ వ్యవహరిం చగా ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి రంగయ్య హాజరై శిక్షణ తరగతులను ఉద్దేశించి ప్రస్తుత రాజకీయ పరిస్థితు లను వివరిస్తూ అనుసరించాల్సిన తీరుపై వారు మాట్లాడారు. భారత రాజ్యం బూర్జువా, భూస్వాముల, పెట్టుబడిదారుల హయాంలో ప్ర స్తుతం ప్రజలు నలిగిపోతున్నారని పెట్టుబడి దారి మార్గాన్ని అనుసరించి విదేశీ, ఆర్థిక, మూలధనం పొందేందుకు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నాయని మండిపడ్డారు. తప్పనిసరిగా ఈ తరగతి పాత్ర దేశ జీవితంలో రాష్ట్రం పాత్ర పనితీరును నిర్ణయిస్తుందని రాష్ట్ర నిర్మాణం పేరుకు సమైక్యం అయినప్పటికీ చాలా అధికారాలు, వనరులు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్నాయన్నారు.

భాషఉమ్మడి ప్రతిపాదికన రాష్ట్రాల ఏర్పాటు డిమాండ్‌ను బూర్జువావర్గం మొదట ప్రతిఘటించినప్పటికీ, ప్రజా ఉద్యమాలు, ఆందోళనలు, తీవ్ర ఒత్తిడి కారణంగా భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అంగీకరించాల్సి వచ్చిందన్నా రు. కేంద్రంలోని బీజేపీ నేతత్వంలోని ప్రభుత్వం భాషా ప్రయుక్త రాష్ట్రాలపై దాడులను ప్రారంభించిందని ఇది సమాఖ్య నిర్మాణాన్ని మరింత బలహీనపరుస్తుందన్నారు. ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయడానికి ఎన్నికైన రాష్ట్ర అసెంబ్లీలను రద్దు చేయడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 అంతర్గత ప్రజాస్వామ్య వ్యతిరేకనిబంధనలను కేంద్రం పదేపదే ఉపయోగించడం సమాఖ్య వ్యవస్థను అణచివేయడానికే అని, రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిపై దాడి చేయడానికి ప్రధాన సాధనంగా ఉంది అని పేర్కొన్నారు. రాజ్యాంగ రాష్ట్రాలు తక్కువ అధికారాన్ని అనుభవిస్తున్నాయన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడేలా చేస్తుందనీ, వారి అభివృద్ధిని పరిమితం చేస్తుంది అని అన్నారు.



అటువంటి పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల మధ్య వైరుధ్యాలు పెరగడం సహజంమని ఈ వైరుధ్యాల అంతర్లీనంగా తరచుగా ఒకవైపు పెద్ద బూర్జువా వర్గానికి మరొక భూస్వాములతో సహా మెజారిటీ ప్రజల మధ్య లోతైన వైరుధ్యం ఉంటుందని అన్నారు. ఈ వైరుధ్యం పెట్టుబడిదారీ విధానంలో అసమాన ఆర్థికాభివద్ధిని పెంచడం వల్ల నిరంతరం తీవ్రమవుతుందనీ దీని రాజకీయ అభివ్యక్తి ప్రాంతీయ రాజకీయ పార్టీల ఆవిర్భావం తో ఈ రాష్ట్రాల ప్రజల భాషా-జాతీయత భావాలను ప్రతిబింభిస్తూ సాధారణంగానే ఈ ప్రాంతంలోని బూర్జువా-భూస్వామ్య వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తాయన్నారు. రాబోయే రోజుల్లో కమ్యూనిస్ట్ లు అందరు కలసి పేద మధ్య తరగతి ప్రజల ప్రశ్నాన ఉద్యమాలు పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ఐద్వా ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు మాలోతు ప్రత్యూష, మన్నూరు జ్యోతి, సీఐటీయూ ఏరియా కార్యదర్శి గణేపాక ఓదెలు, కులవివక్ష పోరాట సమితి ఏరియా కార్యదర్శి ఉసిల్ల కుమార్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామసందీప్, ఆవాజ్‌ఏరియా కార్యదర్శి అతిక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్, సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు, సోషల్ మీడియా ఉపాధ్యక్షులు ఈసంపెల్లి సతీష్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు దాసారపు అనీల్, సీఐటీయూ శ్రామిక మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కూన రాధిక, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పెద్దరాజు, శాఖ కార్యదర్శులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పర్యాటకానికి నెలవు ఓరుగల్లు : ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం

- చారిత్రాత్మక కట్టడాలు, ఆధ్యాత్మిక ప్రదేశాలు అనేకం
- తెలంగాణ రాష్ట్రం వచ్చాకే మన చరిత్రకు గుర్తింపు



నవతెలంగాణ-డెస్క్

పర్యాటక కేంద్రాలకు నిలవుగా ఓరుగల్లు ప్రసిద్ధి చెందిందని, చారిత్రాత్మక కట్టడాలతో పాటు ఆధ్యాత్మిక ప్రదేశాలు అనేకంగా ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా గ్రేటర్ వరంగల్ కాజీపేట మండలం 47వ డివిజన్ పరిధిలోని బోడగుట్ట వద్ద ట్రెక్కింగ్, రాక్ క్లైంబింగ్ శుక్రవారం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీఫ్‌విప్ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్, జిల్లా కలెక్టర్ స్నిక్తా పట్నాయక్‌లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో చారిత్రాత్మక కట్టడాల పరిరక్షణ చేయడం జరుగుతుందని సమైక్య రాష్ట్రంలో వివక్షకు గురైన అనేక చారిత్రాత్మక ప్రదేశాలను స్వరాష్ట్రంలో అభివద్ధి చేయడం జరిగిందన్నారు. నగరంలోని జైన్ టెంపుల్, పద్మాక్షి , భద్రకాళి దేవాలయాలను అభివృద్ధి చేశామని, వందలాది ఏండ్ల చరిత్ర కలిగిన బోడగుట్ట వద్ద తెలంగాణ ట్రెక్కింగ్, అడ్వంచర్‌క్లబ్, పర్యాటకశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం అన్విత, అనంద్, అఖిల్, రాకేష్ వంటి ఔత్సాహికుల సహకారంతో ట్రెక్కింగ్, ర్యాప్లింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు పర్యాటక శాఖ సహకారంతో కృషి చేస్తామన్నారు. బోడగుట్ట ప్రాంతాన్ని పర్యాటకకేంద్రంగా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని నగరం ఇప్పటికే ఎడ్యుకేషనల్ హబ్, కల్చరల్ హబ్, స్పిరుచువల్ హబ్, మెడికల్ హబ్, ఐటీ హబ్‌గా మారిందని పేర్కొన్నారు.

పర్యాటక దినోత్సవం సందర్భంగా భద్రకాళిబండ్ వద్ద బోటింగ్‌ను సైతం ప్రారంభించడం జరిగిందన్నారు. పర్యాటక కేంద్రాలకు నెలువుగా ఓరుగల్లు నగరం ప్రసిద్ధి చెందిందని నగర గొప్పతనాన్ని అందరికీ తెలిసేలా చేయడానికి కషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు, నాయకులు నార్లగిరి రమేష్, దువ్వ కనకరాజు, పర్యాటక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సంరక్ష సేవలు అభినందనీయం

- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్

నవతెలంగాణ-కాశిబుగ్గ

సంరక్ష సూపర్ స్పెషాలిటి అందిస్తున్న వైద్య సేవలు అభినందనీయమని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండ ప్రకాష్ అన్నారు. సంరక్షలో జరుగుతున్న ఉచిత కార్డియాక్ వైద్య శిబిరాన్ని శుక్రవారం మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ సందర్శించారు. ఈసందర్భంగా హాస్పటల్ లోని డయాలసిస్ వార్డును సందర్శించి ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్యశ్రీ వైద్య సేవల గురించి వివరించారు. ఈసందర్భంగా పక్షవాతానికి గురై వారం రోజుల క్రితం సంరక్షలోచేరి, చికిత్స పొందుతున్న సామాజిక నాయకుడు పున్నమాచారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంరక్ష సిబ్బంది బండ ప్రకాష్ ను హాస్పటల్ కు వచ్చిన సందర్భంగా సత్కరించారు. కార్యక్రమంలో వైద్యులు తిరుపతిరెడ్డి, అజీత్ మహమ్మద్, మోహన్, శ్రావణ్, శ్రీనివాస్, పోలా నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.

మానవ జీవన శైలి మార్పుతోనే క్యాన్సర్

- క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ కత్తుల సతీష్



నవతెలంగాణ-మట్టెవాడ

జీవన శైలి మార్పునకు ఎవరూ ప్రాధాన్యం ఇవ్వకపోవడం కారణంగానే క్యాన్సర్ కేసులు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నా యని బోర్డ్ ఆఫ్ సర్టిఫైడ్ హెమటాలజిస్ట్ ప్రముఖ కాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ కత్తుల సతీష్ అన్నారు. అమెరికాలో అంకాలజిస్టుగా పనిచేస్తున్న డాక్టర్ సతీష్ శుక్రవారం వరంగల్‌కువచ్చిన సందర్భంగా రత్న హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి జీవన శైలి మార్పును తెలుసుకోవడం చాలా ముఖ్యమని ధూమపానం, మద్యపానమేకాక ఒంటరితనం, కుంగుబాటు, నిద్ర తగ్గడం వంటివి కూడా క్యాన్సర్ వచ్చేందుకు కారణం అవుతాయని పేర్కొన్నారు. శుద్ధిపేరుతో నిల్వ చేసిన మాంసాహారం తీసుకోవడం కాన్సర్ రావడానికి ప్రధాన కారణమన్నారు. దీనిపై చాలా తక్కువ అవగాహన ఉందని అన్నారు. ఊపిరితిత్తులు, నోరు-గొంతు, ప్యాంక్రియాటిక్, మూత్రపిండాలు, మూత్రాశయం గర్భాశయ క్యాన్సర్ వంటి కనీసం 12 రకాల క్యాన్సర్లు ధూమపానంతో బలంగా ముడిపడి ఉన్నాయని ఆయన వివరించారు. తాజాపండ్లు ఆకుకూరలు కూరగాయలు తీసుకుంటే క్యాన్సర్ దూరం అవుతుందని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ క్యాన్సర్ బారిన పడకుండా చేయడమే తాను లక్ష్యంగా తీసుకున్నానని పేర్కొన్నారు

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-నడికుడ

మండలంలోని వేంకటేశ్వర్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ఆ పార్టీలకు రాజీనామా చేస్తూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రజాక్, మహమ్మద్ ఆదంసాబ్, రంజాన్, మహమ్మద్ షేక్ మహమ్మద్, మహమ్మద్, రజాక్, రహీమ్, రాజ్ మహమ్మద్, ఖరీం, జిలానీ, రఫీ, విక్రమ్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంగ లక్ష్మీ రాజేందర్, ఎంపీపీ మచ్చ అన సూర్య రవీందర్, జెడ్పీటీసీ కొడపాక సుమలత కరుణాకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి గణపతి రెడ్డి, వైస్‌ఎంపీపీ చందా కుమారస్వామి, ఎంపీటీసీ ఎరుకల లింగారెడ్డి, మహేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'ఆశా'లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఆశావర్కర్లను ప్రభుత్వ ఉద్యో గులుగా గుర్తించాలని సీఐటీయూ మండల కార్యదర్శి పుల్ల అశోక్ అ న్నారు. మండల కేంద్రంలోని త హశీల్దారు కార్యాలయం ఆవరణ లో మండల ఆశావర్కర్ల సమ్మె ఐదవ రోజుకు చేరుకుం ది. ఈ సందర్భం గా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఆశా వర్క ర్లపై వివక్ష చూపుతూ వెట్టిచాకిరి చేయిస్తుందన్నారు. ఆశా వర్కర్ల న్యాయ మైన డిమాండ్ల పరిష్కారం కోసం సత్వర చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో దశలవారిగా ఉద్యమాన్ని ఉధృతం చేసి డిమాండ్లను పరిష్కరించుకునేందుకు రాష్ట్రంలోని అన్ని కార్మిక సంఘాలను ఏకం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల మండల అధ్యక్షురాలు చుంచు రాజేశ్వ రి, ఉపాధ్యక్షురాలి బొక్క సునీత, మాచర్ల రజిత, విజయ, నవమణి, సరి త, అరుణ, ఇందిరా, సుకన్య సుమలత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి



నవతెలంగాణ-మట్టెవాడ

భారతీయ వ్యవసాయరంగ పితామహులు ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఎమ్మెస్ విశ్వనాథన్ వ్యవసాయ రంగానికి ఇచ్చిన సిఫార్సులను వెంటనే అమలు చేయాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం రైతు సంఘాల ఆధ్వర్యంలో హెడ్‌పోస్ట్ ఆఫీస్‌సెంటర్లో చందా కాంతయ్య విగ్రహం వద్ద స్వామినాథన్ చిత్రపటానికి పూల మాలవేసి, జోహార్లు అర్పిస్తూ ఘన నివాళులు అర్పించారు. వ్యవసాయం చేసి అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకున్న రైతన్నలకు రైతు సంఘాల నాయకులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా రైతుసంఘాల నాయకులు మాట్లాడుతూ అర్ధ శతాబ్దానికి పైగా వ్యవసాయ రంగంలో ధనిక దేశాలకు దీటుగా వ్యవసాయ రంగంలో అధిక దిగుబడిలిచ్చే వరి గోధుమ వంగడాలను తయారు చేసిన ఘనత స్వామినాథన్ కు దక్కుతుందన్నారు.అలాగే గ్రామీణ ప్రాంతాలలో రైతుల పంటకు గిట్టుబాటు ధర కోసం ప్రభుత్వాలు చట్టం చేయాలని ఆయన పరితపించారని రైతు ప్రయోజనాల కోసం ముందుగా కనీస మద్దతు ధర హక్కు చట్టం చేయాలని కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేశారని వారన్నారు. రైతుల పంట ఉత్పత్తి వ్యయంపై కనీసం150శాతం వారికి దక్కేలా చూడాలని కూడా ఆయన కోరారని వారు అన్నారు. ఆయన చేసిన సిఫార్సులను అమలు చేయకుండా కేంద్రంలో అధికారం వెలగబెట్టిన పార్టీలు చెత్త బుట్టలో పడేసేయని ఆరోపించారు. భారత వ్యవసాయ రంగంలో రైతుల అభివృద్ధి కోసం స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సులను వెంటనే అమలుచేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్రప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, ఏఐకేఎంఎస్ రాష్ట్రకమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, ఎంసీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, సుంచు జగదీష్, బొల్లు ఎల్లయ్య, గంద్రతి హరిబాబు, ఇనుముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మన గుండెను మనమే కాపాడుకోవాలి

- వరంగల్ ఎంజీఎం సూపరింటెండెంట్ వి చంద్రశేఖర్

నవతెలంగాణ-మట్టెవాడ

గుండెను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని తినే ఆహారంతో పాటు శరీరక శ్రమ ఉంటే పది కాలాలపాటు ఆరోగ్యంగా గుండె పని చేస్తుందని వరంగల్ ఎంజీఎం సూపరిండెంట్ వి చంద్రశేఖర్ అన్నారు. 'ప్రపంచ గుండె దినోత్సవం' (వరల్డ్ హార్ట్ డే) ను పురస్కరించుకొని శుక్రవారం కాకతీయ మెడికల్ కాలేజ్ ఆవరణంలోని పీఎంఎస్ఎస్‌వై సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో వరల్డ్ హార్ట్ డే ను ఘనంగా నిర్వహించారు. నోడల్ ఆఫీసర్, డాక్టర్ గోపాల్ రావు, కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ మమతా రెడ్డి, ఇతర గుండె వైద్యులు, సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి గుండె పనితీరును తెలియచేసి గుండెను రక్షించుకోవాల్సిన తగు జాగ్రత్తలు చెప్తూ మాట్లాడిన ఆయన ఈ మధ్యకాలంలో చాలా చాలామంది యువత గుండెపోటుతో మరణించడం చూస్తున్నామని ఇది వేలపాల లేని ఆహారపు అలవాట్లే అనిఅన్నారు. మనం తినే ఆహార అలవాట్లను మార్చుకొని ప్రతిరోజు కూడా తప్పనిసరిగా వ్యాయామం చేస్తూ గుండె పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ డాక్టర్ల సలహాలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్, డాక్టర్ నర్సింగారావు, డాక్టర్ చంద్రశేఖర్ , సి టి వి ఎస్ డాక్టర్స్ సజన్ , రిషి , డాక్టర్ రామ్ రెడ్డి, అర్ ఎం ఓ డాక్టర్ దీపక్ రెడ్డి , నర్సింగ్ సూపర్డెంట్ సుశీల, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయంలో పూజలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని దేవిలాల్‌తండాలో శుక్రవారం తండా ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ దుర్గమ్మగుడి ఆవరణలో శాంతి పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగా తండా ప్రజలు ధూప దీప నైవేద్యాలతో మొక్కుబడులు చెల్లించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ గుగులోతు వీరన్న, భూక్య ప్రవీణ్ కుమార్, గుగులోతు యాకూబ్, గుగులోతు బాలు, ఇస్లావత్ రాజేందర్, భాస్కర్, బాలాజీ, మంగ్యా, దేవిలాల్, హరీష్, వెంకన్న, కిషన్, సుధాకర్, రమేష్, మదన్, బిక్షపతి, చందు, వెంకన్న, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

- ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ, శ్రీనివాస్

నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆరెల్లి కష్ణ, శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎల్బీనగర్ లోని ఐఎఫ్టియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆరెల్లి కష్ణ, శ్రీనివాస్ లు మాట్లాడుతూ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ గత రెండువారాలుగా తమకు కనీస వేతనాలు, ఉద్యోగాల క్రమబద్ధీకరణ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఈఎస్ఐ, పీఎఫ్ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని నిరావధిక సమ్మెలో ఉంటూ వివిధ రూపాల్లో ఆందోళన కొనసాగిస్తున్న ప్రభుత్వంస్పందించకపోవడం సరికాదన్నారు. ఉన్నతమైన ఆశయంతో శిశుమాత సమగ్ర అభివృద్ధి అభివద్ధి కోసం ఏర్పాటుచేసిన ఐసీడీఎస్ క్రమంగా రద్దు చేయాలనే లక్ష్యంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని ఆరోపించారు. అందులో భాగంగానే అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బంది జీతభత్యాలు వారి మౌళిక సౌకర్యాలను, సంక్షేమాన్ని ఆలోచించకుండా నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పేరుతో ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని అమలు చేస్తుందని, దీనివలన అంగన్‌వాడీ ప్రాథమిక లక్ష్యం దెబ్బతింటుందన్నారు. ఐఎఫ్టియు దివంగత జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్.కె ముక్తర్ మూడవ వర్ధంతి సభను నేడుఅన్నపూర్ణ గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగుల దయాకర్, నున్న అప్పారావు పాల్గొన్నారు.

భీమదేవరపల్లిలో అంగన్‌వాడీల బిక్షాటన



నవతెలంగాణ-భీమదేవరపల్లి

తమ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపడంలేదంటూ మండల కేంద్రంలో అంగన్‌వాడీలు శుక్రవారం బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ యూనియన్ ప్రతినిధులు జమున, శోభారాణి, అరుణ, శోభ, రాధలు మాట్లాడుతూ 19 రోజులుగా వేతనాలు పెంచాలని సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ నాణ్చివేత ధోరణి వల్ల మానసిక ఆవేద నకు గురవుతున్నామని బాధ్యతగా అంగన్‌వాడీలతో చర్చలు జరిపి పర్మినెంట్ చేస్తూ వేతనాలు పెంచా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో అంగన్‌వాడీ టీచర్స్‌అండ్‌హెల్పర్స్ సీఐటీయూ నాయకులు రాధిక, నిర్మల, రజిత, లక్ష్మి, అన్నపూర్ణ, సరోజన తదితరులు పాల్గొన్నారు.

రూ.10 వేల కోట్లతో ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాటం చేసిన ఆటో కార్మికులకు రూ.10వేల కోట్లతో ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని హనుమకొండ జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడు గౌని రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంతో పాటు రెండు పర్యాయాలు టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుకు ఆటో కార్మికులు చేసిన కషి ఎనలేనిదని అన్నారు. ప్రభుత్వం ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని వాగ్దానాల మాయమాటలతో కాల యాపన చేస్తుంది తప్ప ఆటో కార్మికులను ఆదుకున్న దాఖలాలు లేవన్నారు. ఎన్నికల ముందే రూ.10వేల కోట్లతో ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయకుంటే కార్మికుల కుటుంబాల ఆగ్రహానికి గురిగాక తప్పదని ఆయన హెచ్చరించారు.

మహిళలపై దాడులు హేయం : ఐద్వా



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

గోపాలపురం గుడిసెల్లో నివసిస్తున్న మహిళలపై దాడిచేయడం హేయమని దీనిని ప్రతి ఒక్కరు ఖండించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు జయశ్రీ, కార్యదర్శి దీపలు అన్నారు. శుక్రవారం హనుమకొం డలో జరిగిన ఐద్వా సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ గోపాలపురంలోని ప్రభుత్వ భూమిలో గత రెండేళ్లుగా నివసిస్తున్న పేదగుడిసెవాసులపై, మహిళలపై కార్పొరేటర్ సింగిరి సునీల్ స్మశాన వాటిక కోసమని పేదలు నివసిస్తున్న భూమిని ఆక్రమించుకునేందుకు జేసీబీతో గుడిసెలను ఎక్కడికి అక్కడ ధ్వంసం చేయడమే కాకుండా గుడిసెవాసులపై దాడికి పాల్పడడం సిగ్గుచేటన్నారు. కార్పొరేటర్ అధికార బలంతో గుండాలను వెంటబెట్టుకొచ్చి మహిళలు అని కూడా చూడకుండా దాడి చేయడం ఇదేమి సంస్కృతి అని దుయ్యబట్టారు. ఈ దాడులను ఐద్వా మహిళా సంఘం తీవ్రంగా ఖండిస్తుంది అని సునీల్ ని, అతని వెంట వచ్చిన గుండాలను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి రమాదేవి, జిల్లా కమిటీ సభ్యులు ఉమా, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ముల్కనూర్ సొసైటీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ

అక్టోబర్ 30న ఎన్నికలు

నవతెలంగాణ-భీమదేవరపల్లి

మండలంలోని ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సొసైటీకి అక్టోబర్ 30న ఎన్నికల నిర్వహిస్తున్నట్లు సహకార ఎన్నికల అధికారిని నీరజ తెలిపారు. సొసైటీ పరిధిలోని ఐదు డైరెక్టర్ల స్థానాలు 4, 6,10,11,13 స్థానాలకు ఎన్నికలు ఉంటాయని అన్నారు. అక్టోబర్ 16న నామినేషన్లు, 17న పరిశీలన,18న ఉపసంహరణ అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు ఏకగ్రీవంగా ఎన్నికైతే అభ్యర్థుల వివరాలను వెల్లడిస్తామని తెలిపారు. 30న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు సొసైటీ కార్యాలయంలో ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు జరిపి గెలుపొందిన అభ్యర్థుల వివరాలు వెల్లడిస్తామన్నారు. ఐదు డైరెక్టర్ల స్థానాల్లో 4,6,10 స్థానాలు ఇతరులకు, 11వ స్థానం షెడ్యూల్ కులాల వారికి, 13వ స్థానం వెనుకబడిన తరగతులు కేటాయించినట్లు తెలిపారు.

తహశీల్దార్ కార్యాలయం ముందు 'ఆశా'ల నిరసన



నవతెలంగాణ-భీమదేవరపల్లి

సమ్మెలో భాగంగా ఆశా కార్యకర్తలు మండల కేంద్రం తహశీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం తమ నిరసన తెలిపారు. ఈ సందర్భం గా సీఐటీయూ మండల అధ్యక్షురాలు కొంకట పద్మ మాట్లాడుతూ పని భారం తగ్గిస్తూ ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలన్నారు. ప్రతీ నెల గర్భిణీలను గుర్తిస్తూ ప్రభుత్వ దావాఖానాల్లో తప్పనిసరిగా చేర్చాలనే టార్గెట్ తొలగించాలన్నారు. సమస్యలు పరిష్కరించ నట్లయితే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల సీఐటీయూ మండల కార్యదర్శి గొర్రె పుతిలి, కొమ్ముల స్వరూప, కల్పన, పద్మసునీత, భాగ్యలక్ష్మి, జ్యోతి, గంగా, జమున తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో కార్మికుల నిరసన



నవతెలంగాణ-హనుమకొండ

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం చెల్లించి వారిని రెగ్యులర్ చేయాలని మధ్యాహ్న భోజన కార్మికులు 10వ రోజు సమ్మెలో కళ్లకు గంతలతో నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో ఏకశిలా పార్క్ వద్ద సమ్మెలోని కార్మికులను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు దర్మల రామ్మూర్తి మాట్లాడుతు భోజనకార్మికులు శ్రమదోపిడికి గురైవుతున్నారని శ్రమకు తగిన వేతనం ఇవ్వాలని కనీసవేతన చట్టాన్ని అమలు చేసి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని, వంటలకు కావలసిన పాత్రలు, గ్యాస్, ప్రభుత్వం అందచేయాలన్నారు. అలాగే అసెంబ్లీ సాక్షిగా మంత్రి సబితారెడ్డి ప్రకటించిన గౌరవవేతనం, పెండింగ్ బిల్లులు చెల్లించాలని కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ ప్రమాద భీమా కల్పించాలని లేని పక్షంలో ఉద్యమం మరింత ఉదతం చేస్తామని ప్రభుత్వాన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం లలిత, విజయ, ఇందిర, వనమాల, లలిత, కవిత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల హక్కుల సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-దామెర

ముదిరాజ్ హక్కుల సాధనకై కషి చేయాలని మోపా దామెర మండల అధ్యక్ష కార్యదర్శులు తక్కల్ల నరేష్ ఆలేటి ప్రసాద్ అన్నారు. ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ మోప ఆధ్వర్యంలో అక్టోబర్ 1న ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన ముదిరాజ్ సింహగర్జన ర్యాలీ సభను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష కార్యదర్శులు నరేష్, ప్రసాద్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో ముదిరాజులు అధిక శాతం ఉన్నప్పటికీ రాజకీయంగా ఎదగలేకపోతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో సానబోయిన కిరణ్, కిషోర్, పిట్టల అరవింద్, రాకేష్, పిట్టల సురేష్ ,ఆలేటి ప్రవీణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్ 1వ డివిజన్‌లో పడకేసిన పారిశుధ్యం

- అభివృద్ధికి నోచుకొని ఎర్రగట్టుగుట్ట ప్రాంతం
- పట్టించుకోని పాలకులు
- చోద్యం చూస్తున్న అధికారులు
- ఆందోళనకు గురవుతున్న పలుకాలనీవాసులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 1వ డివిజన్ పరిధి ఎర్రగట్టుగుట్ట ప్రాంతంలో పలు కాలనీల ప్రజలు రోడ్లు డ్రైనేజీ వ్యవస్థల సరిగా లేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఆయా కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరచి ప్రజారోగ్య సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు సంబంధిత నియోజకవర్గ ఎమ్మెల్యేతో పాటు కార్పోరేటర్, కార్పోరేషన్ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదని పలువురు కాలనీవాసులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. నగరానికి కూత వేటు దూరంలో ఉన్న ఎర్రగట్టుగుట్టప్రాంతంలోని పలు కాలనీలలో ఏళ్లు గడిచినా ఆ యా కాలనీలు అభివృద్ధికినోచుకోక నానాయాతనలు పడుతున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అయా కాలనీలలో సీసీ రోడ్లు, డ్రేనేజీలేక మురుగునీరు చేరి రహదారులు కుంటలను తలపిస్తున్నాయని బోరుమంటున్నారు. విద్యావంతులు ఉన్న ఇటువంటి కాలనీలే అభివృద్ధికి నోచుకోక ఇబ్బందులు పడుతుంటూ నిరక్షరాస్యుల కాలనీలలో పరిస్థితి ఇంకెంత దుర్భరంగా



ఉంటుందోనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైన నియోజకవర్గ ఎమ్మెల్యే, కార్పోరేషన్ అధికారులు సమన్వయంతో పనిచేసి ఎర్రగట్టుగుట్ట ప్రాంతంలోని ఆయా కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించి ప్రజారోగ్య సమస్యలను పరిష్కరించి ఆరోగ్య కాలనీల నిర్మాణం కోసం కృషి చేయాలని విద్యావంతులు కోరుతున్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు ఎన్ఎఫ్ఐడబ్ల్యు స్వాగతిస్తుంది

- ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్రప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి



నవతెలంగాణ-హనుమకొండ

కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళ రిజర్వేషన్ బిల్లును ఎన్ఎఫ్ఐడబ్ల్యు స్వాగతిస్తుందని కానీ బిల్లులో ఓబీసీ సబ్ కోట గురించి డిమాండ్ చేస్తున్నామని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు రాష్ట ప్రధాన కార్యదర్శి నేదునూరు జ్యోతి అన్నారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యు ఆధ్వర్యంలో శుక్రవారం బాలసముద్రంలోని సీపీఐ కార్యాలయంలో 'మహిళా రిజర్వేషన్ బిల్లు సవాళ్ళు, పరిష్కారం మార్గాలు' అనే అంశంపై మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రసమల్ల దీన అధ్యక్షతన సెమినార్ నిర్వహించడం జరిగినది. ఈ సెమినారునకు ప్రధాన వక్తగా నేదునూరి జ్యోతి హాజరై మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లును భారత జాతీయ మహిళా సమాఖ్య స్వాగతిస్తుందని ఓబీసీల సబ్‌కోటకై డిమాండ్ చేస్తూ ఉద్యమిస్తుందన్నారు. 1963లో భారత పార్లమెంటులో రేణు చక్రవర్తి గీతా ముఖర్జీ వంటి ప్రముఖ పార్లమెంటేరియన్స్ చట్టసభలలో 33శాతం రిజర్వేషన్లు కల్పించి దేశ సమగ్ర అభివద్ధిలో మహిళా భాగస్వామ్యాన్ని పెంచాలని డిమాండ్ చేశారని ఈ నేపథ్యంలో పార్లమెంట్ సెలెక్ట్ కమిటీ అధినేత్రిగా ప్రముఖ కమ్యూనిస్టు నాయకురాలు బెస్ట్ పార్లమెంటేరియన్ సభ్యురాలు మహిళా హక్కుల ఉద్యమ నేత గీతా ముఖర్జీ ద్వారా కమిటీ వేయడం జరిగిందన్నారు. 60 ఏళ్లుగా పార్లమెంటు మహిళా బిల్లును ఆమోదించకుండా కుంటి సాకులు చెపుతూ వాయిదా వేస్తూ వచ్చి ఇప్పుడు అకస్మాత్తుగా మోడీ ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు పెట్టి 33 శాతం మహిళా బిల్లు ఆమోదించడం స్వాగతించడమే కానీ జనాభాలో 50 శాతం గా ఉన్న ఓబీసీలకు సబ్ కోటా కేటాయించక పోవడం సరికాదన్నారు. 2014 నుండి బీజేపీకి పార్లమెంటులో మెజార్టీ ఉన్నప్పటికీ పదేళ్లుకావాలని వాయిదావేస్తూ బిల్లు పెట్టకుండా ఉండి మహిళా లోకానికి తీవ్ర అన్యాయమన్నారు.

రానున్న 2024 పార్లమెంట్ ఎన్నికలలో మహిళ ఓట్లు పొంది మళ్లీ అధికారంలోకి రావాలనే కుటిల బుద్ధితోనే మహిళా బిల్లు తీసుకొచ్చారని చిత్తశుద్ధి ఉంటే 2024 ఎన్నికల నుండే మహిళా బిల్లు అమలు చేస్తూ ఓబీసీ సబ్ కోట కేటాయిస్తూ ఎన్నికల్లోకి వెళ్లాలని డిమాండ్ చేశారు. ఓబీసీలకు సబ్‌కోటా కేటాయించాలని అప్పుడే మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకురావాలని అలాకాకుండా రాజకీయంగా మహిళల ఓటు బ్యాంక్‌ను వాడుకోవాలని నేటి బీజేపీ ప్రభుత్వం చూడడం అనేది అవకాశవాద ధోరణికి అద్దం పడుతుందన్నారు. మహిళా సాధికారత కొరకు లింగ సమానత్వం కొరకు సమాన పనికి సమాన వేతనం కొరకు జనాభాలో సగభాగంగా ఉన్న మహిళా శక్తికి సామాజిక న్యాయం అందాలంటే మేమెంత జనాభా మాకు అంత వాటా కేటాయించి తీరాలని అందుకు భారత జాతీయ మహిళా సమాఖ్య నిరంతరం నిర్విరామ క్రియాశీల పోరాటాలను కొనసాగిస్తుందని అందుకు మహిళలోకం సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్లు కల్పించినంతమాత్రాన చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెంచినంత మాత్రాన మహిళాలోకానికి న్యాయం జరుగుతుందనేది అందరి భ్రాక్షగానే ఉంటుంది సమాజంలో మహిళ పట్ల ఉండేటువంటి దక్పథం మారవలసినటువంటి అవసరం ఉందని ఉద్బో ధించారు.

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మండసదాలక్ష్మి మాట్లాడుతూ ఒకవైపు సనాతన సాంప్రదాయాల పేరుతో విశ్వాసాల పేరుతో ఆచారాల పేరుతో నమ్మకాల పేరుతో మహిళను వంచిస్తూ వంటగదిగే పరిమితం చేసే దుష్టపన్నాగం జరుగుతున్న నేపథ్యాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని మహిళా లోకానికి పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఎత్తుగడలను ఎండగట్టాలని అన్నివర్గాలకు న్యాయం జరిగినప్పుడే గౌరవం, ప్రాతినిధ్యము లభిస్తుందని మహిళా లోకం ఉద్యమించవలసిన అవసరం ఉందని ఉద్బోధించారు భారతరాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని లౌకికవాదాన్ని పరిరక్షించుకొనుటకు ప్రజాస్వామిక ప్రతిఘటన ఉద్యమాలలో మహిళ లోకం కదం తొక్కాలని సెమినార్లో ఆమె మహిళలకు పిలుపునిచ్చారు. ఈ సెమినార్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి మంచాల రమాదేవి, గడ్డం లలిత, తిరుమల, మౌనిక, ఉమ, లక్ష్మి, రజిత, విజయ, మారాం రజిథ్, రాధిక, అయిలమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేయూ వీసీ, రిజిస్ట్రార్‌లు స్పందించకుంటే ఎంతకైనా తెగిస్తాం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీ పీహెచ్‌డి అడ్మిషన్‌లలో కేయూ వైస్‌ఛాన్స్‌లర్ రమేష్, రిజిస్ట్రార్‌లు శ్రీనివాసరావు, డీన్స్ అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని విద్యార్థులు 24 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్న యూనివర్సిటీ అధికారులు స్పందించడం లేదని వారికి దీక్షల పట్ల నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుబాసి వాసుదేవ్ అన్నారు. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని దాడులకు కూడా వెనుకడబోమని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న వీసీ ప్రొఫెసర్ రమేష్ సైకోలా ప్రవర్తిస్తున్నారని త్వరలోనే తగిన బుద్ధి చెప్తామని అన్నారు. సీపీ.రంగనాథ్ విద్యార్థులను బెదిరింపులకు గురిచేసి దారుణంగా కొట్టారని అయినా కూడా అన్యాయలను ఎదిరించడంలో విద్యార్థులు ఎప్పుడు ముందు ఉంటారని ప్రాణత్యాగానికి కూడా సిద్ధమని తెలిపారు. 24వ రోజు దీక్షలకు బీజేపీ రాష్ట్ర నాయకులు బుర్రి ఉమ శంకర్, బహుజన కళాకారుడు బరిగెల బాబులు సంఘీభావం తెలిపారు.

ఈ దీక్షలో అంబాలకిరణ్, మాచర్ల రాంబాబు, నిమ్మల రాజేష్, బొట్ల మనోహర్, ఎండి.పాషా, కేతపాక ప్రసాద్, కాయిత నాగరాజు, టి.రమేష్, అమర్, విజయ్, శ్రీధర్, శివ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నాడు ఉమ్మడి రాష్ట్రంలో నియోజకవర్గానికి మొత్తానికి రూ.5కోట్లు వచ్చిన దాఖలాలు లేవునేడు ఒక్కో డివిజన్‌కి దాదాపు పది కోట్లు పైగా ఖర్చు చేశాం వరంగల్ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక నిధుల కేటాయింపుజిడబ్ల్యూఎంసి, కుడా నిధులతో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివద్ధి కార్యక్రమాలను నిరంతరం చేపట్టడం జరుగుతుందన్నారు. 10వ డివిజన్ పరిధిలోని రాయపురా పద్మాక్షి కాలనీలో దాదాపు కోటిరూపాయల నిధులతో సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు నగరం ముంపుబారిన పడకుండా నివారణ చర్యల్లో భాగంగా అభివద్ధి కార్యక్రమాలు ఈ కార్యక్రమంలో కుడాచైర్మన్ సంగం రెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, చీకటి ఆనంద్ శారద, మాజీ డిప్యూటీ మేయర్ సిరాజుద్దీన, వరంగల్ పశ్చిమ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా సదానందం

నవతెలంగాణ-భీమదేవరపల్లి

పీఆర్ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం సమితి అధ్యక్షులుగా ముల్కనూర్‌కు చెందిన చెరుకు సదానందం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షులుగా పోగుల కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా ఎ.రామకష్ణ, మాడుగుల రాజమౌళి, కోల సాంబయ్య, కుమ్మరి రాజు, గడ్డం వెంకట్, చంద్రకళ తదితరులు ఎన్నికయ్యారు.

చేనేతరంగానికి పెద్దపీట

నవతెలంగాణ-శాయంపేట

సీఎం కేసీఆర్ చేనేత రంగం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ పెద్దపీట వేస్తున్నారని చేనేత సొసైటీ చైర్మన్ మామిడి శంకర్ లింగం అన్నారు. మండల కేంద్రంలోని చేనేత సొసైటీలో శుక్రవారం 62వ వార్షిక 76వ అర్ధసంవత్సర సాధారణ మహాసభ చైర్మన్ శంకర్‌లింగం అధ్యక్షతన నిర్వహించారు. ప్రభుత్వం చేనేత మిత్ర పథకం ద్వారా ప్రతినెల కార్మికుడికి రూ.2వేలు , అనుబంధ కార్మికుడికి రూ.1,000లు కార్మికులకు అందజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో దిడ్డి రమేష్, బాసాని సాంబయ్య, రంగు ఆనందం, బూర లక్ష్మీనారాయణ, దిడ్డి ప్రభాకర్, మెండు సమ్మక్క,మత్స్యగిరిస్వామి ఆలయచైర్మన్ సామల బిక్షపతి, కార్మికులు పాల్గొన్నారు.



పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-నడికుడ

అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యంతో జీవనం సాగించాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఐసీడీఎస్ పరకాల ప్రాజెక్టు ముస్త్యాలపల్లి సెక్టార్ చర్లపల్లిలో పోషణ అభియాన్ పోషణ మాస ఉత్సవంలో ఎమ్మెల్యే అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిడిపిఓ భాగ్యలక్ష్మి, సూపర్వైజర్ రోజారాణి, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్యా, తాళ్లపల్లి మంజుల, శీలం సరిత, హెచ్‌ఎం అచ్చ సుదర్శన్, పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన విశ్రాంత ఉపాధ్యాయులు



నవతెలంగాణ-వేలేరు

వేలేరు జడ్పీహెచ్ఎస్‌ను రిటైర్డ్ డిగ్రీ కాలేజ్ లెక్చరర్ డాక్టర్ వెన్నవరం ఈదారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు వి.రాజిరెడ్డి, మల్లారెడ్డిలు సందర్శించారు. పలు సందర్భాలలో పాఠశాలకు ఈదారెడ్డి పలు పుస్తకాలను వితరణ చేశారు. ఇటీవల గెజిటెడ్ హెచ్‌ఎం బదిలీల్లో భాగంగా వేలేరు పాఠశాలకు విచ్చేసిన గౌరిశెట్టి రాజన్నను మర్యాదపూర్వకంగా కలిసి గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తకాలను పరిశీలించారు. పాఠశాలను సందర్శించిన విశ్రాంత ఉపాధ్యాయులు, హెచ్‌ఎంగా పనిచేస్తున్న గౌరీశెట్టి రాజన్న అందరూ వేలేరుకు చెందినవారు కావడం విశేషం. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయురాలు, పాఠశాల గ్రంథాలయ ఇంచార్జ్ పోతుల ఉమాదేవి, సిఆర్ పి మొగిలిచర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పంచప్రాన్ ప్రతిజ్ఞ



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మేరి మాటి మేర దేశ్ కార్యక్రమంలో భాగంగా పంచప్రాన్ ప్రతిజ్ఞ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఉపాధ్యాయుల చేత, విద్యార్థుల చేత, తల్లిదండ్రులచే చేయించారు. అనంతరం హెచ్‌ఎం మాట్లాడుతూ స్వాతంత్ర్య అమత్యోత్సవంలో భాగంగా భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ మేరీ మాటీ మేరా దేశ్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించారనీ, అభిరుచి అభివద్ధి చెందుతున్న దేశంగానే కొనసాగుతున్న భారత్‌ను పాతికేళ్లలో అభివద్ధి చెందిన దేశంగా అవతరింప చేద్దామని ఈ సందర్భంగా నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, జ్యోతి, బాబురావు అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్యా, తాళ్లపల్లి మంజుల, శీలం సరిత, తల్లులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE, CUM I ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, HANUMAKONDA AT: HANMAKONDA
O.S.No. 745 OF 2023

Between:
1. Dharmapuri Purna Chandra Kumar S/o Dharmapuri Satyanarayana, Aged about 38 years, Occ: Private Employee,
2. Dharmapuri Ishaani D/o. Dharmapuri Purna Chandra Kumar, Aged about 4 years.
Both are R/o H.No.3-15-158/501, Aditya Enclave Apartment, Venkata Ramana Colony, Near Vignan Bharathi School, Mallapur, VTC: Uppal, PO: I.e. Nacharam, Sub District Uppal, Medchal-Malkajgiri District.
Plaintiff No.2 being minor rep. by her father Dharmapuri Purna Chandra Kumar S/o Dharmapuri Satyanarayana, as natural guardian.
.....Plaintiffs
AND
1. The Tahasildar, Kazipet Mandal, Warangal Urban District.
2. ALL CONCERNED
.....Defendants

To
ALL CONCERNED

Please take Notice that, the above said Plaintiffs have filed the Suit for Declaration to declare the Plaintiffs are the Legal Heirs of Late Kajipeta Sirisha in respect of suit schedule property, in which if any person or persons having any claim, interest or objections they may appear before the above said court on 05-10-2023 at 10.30 a.m., as such please make it convenient to attend either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte.

SUIT SCHEDULE -A PROPERTY
All that open Plot out of Survey No.1069, to an extent of 250.00 Sq.yrds., or 209.00 Sq.meters., situated at Madikonda Revenue Village, Hanamkonda Mandal, Warangal District within the Warangal Municipal Corporation Limits and within the Registration District and Joint Sub-Registrar, Warangal (Urban), and bounded as follows: **EAST** : Land belongs to N.G.Os. Colony, **WEST** : Remaining Land of Donor. **NORTH** : 30'-0" Road. **SOUTH** : Plot of Satheesh Kumar.

SUIT SCHEDULE -B PROPERTY
All that open Plot No.66 admeasuring 323-33 Sq.yrds., from out of total extend of land admeasuring Ac.9-17.5 Gts., located in Sy.Nos.89 corresponding to its revised Survey Nos.89/1 corresponding to its revised Survey Nos.89/1/1 and 89/1/2, Sy.No.90 corresponding to its revised Survey Nos.90/1 (revised No.90/6), 90/1/1 (revised No.90/1/5), 90/1/2 (revised No.90/1/6), 90/3 (revised No.90/5), Sy.No.91 corresponding to its revised survey Nos.91/1/1 (revised No.91/1/5), 91/1/2 (revised No.91/1/6), 91/2 (revised No.91/8), 91/3 (revised No.91/9) and 91/4 (revised No.91/10), Sy.No.92 corresponding to its revised Survey Nos.92/1 (revised No.92/6), 92/1/1 (revised No.92/1/3) and 92/4 of Nashkal Village, Chilpur Mandal, Jangaon District, covered by Layout Vide D.P.No.24/2019, File No. 000036/LT/U6/KUDA within the Registration District Warangal, SRO Ghanpur Station and bounded as follows:
NORTH : 40 Feet Wide Road.
SOUTH : Plot No.67.
EAST : Plot No.93.
WEST : 40 Feet Wide Road.
/BY ORDER OF THE COURT/
D.VENKAT REDDY
ADVOCATE.
Cell: 9948097075.

పెంబర్తి సర్పంచ్‌ను అభినందించిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



2023-2024 సంవత్సరానికి గాను జాతీయ స్థాయిలో ఉత్తమ పర్యాటక గ్రామ పంచాయతీగా ఎంపికైన జనగామ మండలం పెంబర్తి గ్రామ సర్పంచ్ అంబాల అంజనేయులు గౌడ్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అభినందించారు. జిల్లాలో ఎప్పటి నుండో అన్ని రంగాల్లో ముందున్న గ్రామం ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అంబాల (మూల) రవి గౌడ్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

గౌడ కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-దేవరుప్పుల



మండల కేంద్రంలో మంత్రి దయాకరావు ప్రత్యేక నిధుల నుంచి నిర్మాణం చేపట్టిన గౌడ కులస్తుల కమ్యూనిటీ భవన భూమి పూజ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ కుల అధ్యక్షుడు కారుపోతుల యాదయ్య మాట్లాడుతూ కమ్యూనిటీ భవన నిర్మాణానికి నలభై లక్షలు మంజూరు చేసిన మంత్రి దయాకర్ రావుకు ప్రతి ఒక్కరు రుణపడి ఉంటామని తెలిపారు.పనులను వెంటనే చేపట్టి రెండు నెలలు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రమాదేవి, మండల రైతు బంధు నరసింహారెడ్డి, బారాస జిల్లా యువజన నాయకుడు సుందర్ రామ్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, జిల్లా గ్రంథాల డైరెక్టర్ బిక్షపతి, తీగల సత్తయ్య, బబ్బూరి యాదగిరి, గొడిశాల మల్లేష్, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

పల్లాది కేసీఆర్ వర్గం..పార్టీ నిర్ణయం శిరోధార్యం

సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్‌ల సమావేశంలో పల్లా రాజేశ్వరరెడ్డి

నవతెలంగాణ-జనగామ

మనది బిఆర్ఎస్ పార్టీ... పల్లా రాజేశ్వర్ రెడ్డిది ఎవరి వర్గమో కాదు... కెసిఆర్ వర్గం అని రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం నిడికొండ వెంకటేశ్వర గార్డెన్లో జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జిలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియా ఇన్చార్జిలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతిపక్షాలు మన పార్టీ పైననో, మన లీడర్ల పైననో తప్పుడు కామెంట్లు చేస్తే ప్రతిదానికి స్పందించాల్సిన అవసరం లేదన్నారు. మనం సమాధానం చెబితే లెక్కలతో పక్కాగా ఉండాలన్నారు. విమర్శలకు ప్రతి విమర్శ సమాధానం కాదు అని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు బూతులు మాట్లాడితే మనం సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. బూతులకు ఆధారాలతో సమాధానం చెప్పాలన్నారు. అదేవిధంగా మన ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై పక్కాగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామ, మండల ప్రణాళికలతో ముందుకు పోవాలన్నారు. వ్యవసాయం అభివద్ధి వంటి వాటిలో లెక్కలతో పక్కాగా సమాధానం చెప్పాలని అన్నారు. ప్రతి కార్యకర్తతో రెగ్యులర్ గా టచ్ లో ఉంటాను, ఫోన్లో ఎప్పటికీఅప్పుడు అందుబాటులో ఉంటాను అని చెప్పారు. పార్టీ నిర్ణయం శిరోధార్యం, అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న కట్టుబడి పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. అంతకు ముందుగా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ జిల్లా ప్రజల పోరాట స్ఫూర్తిని గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి పలువురు పార్టీ జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు లెక్చరర్ల వినతి



ఈసందర్భంగా కాంట్రాక్టు లెక్చరర్లు తమ సమస్యలను పరిష్కరించి తక్షణమే పర్మినెంట్ చేయాలని కోరుతూ ఆ సంఘం నాయకులు ఎమ్మెల్సీకి వినతిపత్రం అందించారు. వినతిపత్రం అందజేసిన వారిలో లెక్చరర్లు ప్రవీణ్ కుమార్, శంకర్, ప్రియదర్శిని, రవికుమార్ తదితరులు ఉన్నారు.

బ్యాంకుల ముందు బారులు తీరిన జనం



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

తెలంగాణ ప్రభుత్వం మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రైతుల లక్ష రూపాయల రుణమాఫీని 4 విడతల్లో నాలుగు సంవత్సరాల కాలంలో మాఫీ చేసింది. తిరిగి రెండవసారి అధికారంలోకి వచ్చినప్పుడు కూడా లక్ష రూపాయల రుణమాఫీ ని ప్రకటించింది. దాదాపు ఎన్నికలు జరిగి ఐదు సంవత్సరాలు కావస్తున్న చివరి దశలో రైతుల రుణమాఫీ ని బ్యాంకు అకౌంట్లో జమ చేస్తున్నది. 2018 డిసెంబర్ నాటికి రైతుకు ఉన్న రుణమును లెక్కకు తీసుకొని అమలు చేస్తున్నది. నాటినుండి నేటి వరకు రైతుల అప్పు ఉన్నదానికి మూడింతలు అయింది అని రైతులు వాపోతున్నారు. కాగా గత రెండు నెలల నుండి ప్రభుత్వము బ్యాంకుల్లో రుణమాఫీ జమ చేయడం ప్రారంభ ప్రారంభమైన నాటి నుండి క్రమంగా రుణమాఫీ అయిన రైతులు తిరిగి రెన్యువల్ చేయడం ప్రారంభిస్తున్నారు. ప్రభుత్వము రుణమాఫీ చేస్తుందన్న ఆశతో గత ఐదు సంవత్సరాల నుండి రైతులు అప్పు కట్టకపోయేసరికి అప్పుడు లక్ష రూపాయలు ఉన్న అప్పు ఇప్పుడు దాదాపు 2.50 లక్షల అయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనితో రైతులు ప్రతిరోజు బ్యాంకుల ముందు బారులు తీరుతున్నారు. దీనితో మండలంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు ముందు రోజువారి ఖాతాదారులతో కలుపుకొని 300 నుండి 500 వరకు జనం వస్తున్నారు. ప్రతిరోజు బ్యాంకు ముందు జాతరలా కొనసాగుతుంది.

ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి



మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో కౌన్సిలర్లు

నవతెలంగాణ-జనగామ

పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పై దృష్టి కేంద్రీకరించాలని జనగామ మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులకు సూచించారు. శుక్రవారం మున్సిపల్ సమావేశపు హాల్లో చైర్ పర్సన్ పోకల జమున అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ సువాసిని పాల్గొన్నారు.ఈసమావేశంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు మాట్లాడారు.. ఈ సందర్భంగా 11 ఎజెండా అంశాలలో 4 ఏజెండా అంశాలను తిరస్కరించి మిగతావి ఆమోదం తెలపడం జరిగింది.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ సువాసిని మాట్లాడుతూ అధికారులు తప్పనిసరిగా కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు వాటి సమస్యలు దష్టికి తెచ్చినప్పుడు ప్రతి సమస్యను పరిష్కరించి వారి దష్టికి తీసుకెళ్లాలని, ప్రతి విషయాన్ని నేను ఫాలోఫ్ లో ఉంటానని అధికారులు నిర్లక్ష్యం వహిస్తే మేము జారీ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రజిత డి ఈ చంద్రమౌళి, టిపిఓ సానిటరీ స్పెక్టర్, వైస్ చైర్మన్ రాంప్రసాద్, మేనేజర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ వెంటనే చేయాలి

నవతెలంగాణ-జఫర్ గడ్

రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని, రైతు రుణమాఫీ రైతులకు ఎప్పటి వరకు మాఫీ చేస్తారో హామీ ఇవ్వాలని రైతు సంఘం జెఎసి కన్వీనర్ బొమ్మినేని రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, తరువాత తాసిల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిందని చెపుతుంది. బ్యాంకు అధికారుల దగ్గరికి వెళ్లి మాది రుణమాఫీ అయిందా అని అడిగితే కాలేదని పలుమార్లు తిప్పి పంపుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు రుణమాఫీ ఎందుకు కావడం లేదని వ్యవసాయ అధికారిని వివరణ కోరగా. ఆమె మాట్లాడుతూ ఈ విషయాన్ని పై అధికారుల దష్టికి తీసుకెళ్తాను తెలియజేశారు. మా రఘునాథ్ పల్లి గ్రామంలో చాలా మందిరైతు రుణమాఫీ కాలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీ ఎలా ప్రభుత్వ చొరవ తీసుకొని వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కొందరికి రుణమాఫీ గడి మరో కొందరికి పడకపోవడంతో రైతులు చాలా బాధపడుతున్నారని తెలియజేశారు. రైతులందరికీ రుణమాఫీ చేయాలని వేడుకుంటున్నా రు. ఈ కార్యక్రమంలో రైతులు జనార్ధన్ రెడ్డి, మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, నర్సిరెడ్డి, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

నవతెలంగాణ-పాలకుర్తి

షహీద్ భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకుని నేడు శనివారం మహాత్మా హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల బషారత్ గార్డెన్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రక్తదాన శిబిరానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో పాటు వర్ధన్నపేట ఏసీపి రఘు చందర్, వందేమాతరం ఫౌండేషన్ అధ్యక్షులు తక్కలపల్లి రవీందర్ లు హాజరవుతున్నారని తెలిపారు. రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసేందుకు యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని రవీందర్ కోరారు.

తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలను చేసిన ఘనత కేసీఆర్‌ది: మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-డెస్క్

గిరిజన తండాల అభివృద్ధి లక్ష్యంగా కేసీఆర్ పనిచేయడం జరుగుతుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం తండా బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని తండా మైదం చెరువు తండా బోడోనికుంట తండా రామేశ్వరం కడగుట్ట తండ లో విస్తత ప్రచారం నిర్వహించి పోల్ అభివద్ధి కార్యక్రమాలను చేపట్టాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన తండాల్లో రూపురేఖలు మార్చాలని సంకల్పంతోనే కేసీఆర్ ప్రత్యేక గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయడం జరిగిందని గిరిజనులు అంతా ఐక్యతతో పనిచేసి తమ తండాలను మరింత అభివద్ధి చేసుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేస్తూ ప్రతిపక్ష పార్టీలకు అవకాశం ఇవ్వకుండా పాలకుర్తి నియోజకవర్గం లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య మార్కెట్ చైర్మన్ రాము మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు ఎంపీపీ జ్యోతి ఆయా గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు టీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు గురించి అవగాహన కలిగించాలి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఓటు హక్కు వినియోగించడంలో ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని జిల్లా అధికారులకు కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, సుహాసినిలతో కలిసి ఆయన కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నోడల్ అధికారులకు కేటాయించిన పనులను సమీక్షించాలని కోరారు. మ్యాన్ పవర్ కమిటీ, ట్రైనింగ్ కమిటీ, మెటీరియల్ మేనేజ్‌మెంట్ కమిటీ, ట్రాన్స్‌పోర్టు, సైబర్ కమిటీ, లా అండ్ ఆర్డర్ సెక్యూరిటీ కమిటీ, ఈ వి ఎం మేనేజ్‌మెంట్ కమిటీ, మోడల్ కాండక్టు కమిటీ, అంచనాల కమిటీ, బ్యాలెట్ పేపర్ కమిటీ, కమ్యూనికేషన్ కమిటీ తదితర కమిటీలపై ఆయన సమీక్ష చేస్తూ తీసుకోవల్సిన చర్యల గురించి అవగాహన కల్పించారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల వారీగా ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగంపై ప్రత్యేక క్యాంపెనింగ్ చేయడం ప్రారంభించామని, ఓటు హక్కు వినియోగించడంలో ప్రతి యువతీ యువకుడు అవగాహన కలిగి ఉండాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జనగామ, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్‌ఒలు మురళీకృష్ణ, రామ్మూర్తి, సిపిఒ ఇస్మాయిల్, వినోద్‌కుమార్, రవీందర్, ఎతే శాం అలీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు రక్షణ కల్పించాలి : ఐద్వా

నవతెలంగాణ-స్టేషన్ ఘన్ పూర్



దేశం, రాష్ట్రంలో రోజు రోజుకు మహిళలపై హింస పెరిగిపో తుందని, మహి ళలకు రక్షణ కల్పించాలని ఐద్వా నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన జీపు జాతా శుక్రవారం చిల్పూర్ మండల కేంద్రానికి చేరుకుంది. సీపీఎం మండల కార్యదర్శి సాదం రమేష్, మండల కమిటి సభ్యులు సాదం శ్రీనివాస్, పోలు సంపత్, ముడిక బీమయ్య, నారబోయిన భిక్షపతిలు వారికీ స్వాగతం పలికారు. మహిళా సంఘం రాష్ట్ర నాయకులు బత్తుల హైమావతి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఇర్రి హల్య, ఎండీ శబానా మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ కరువవుతోందని, హింసను రెచ్చగొడుతోన్న బిజెపిని గద్దె దించాలని కోరారు. మహిళలకు, చిన్నారులకు రక్షణ కల్పించే చట్టాలను కఠినంగా అమలు చేయాలని, దాడుల నుంచి రక్షణ కల్పించేందుకు సిట్టింగ్ జడ్జి, జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి అనుసరిస్తోన్న మతోన్మాద, పాసిస్టు విధానాల వల్ల మహిళలపై దాడులు, హింస పెరిగాయని చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చీర రజిత. మోకు భవాని, పావని, పందిల్ల కళ్యాణి, బూడిద అంజమ్మ, శ్రీలత, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-జఫర్ గడ్

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కూనూరు ఎంపీపీ రడపాక సుదర్శన్, ఎస్సై మహేందర్,అన్నారు. పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూనూరు లో స్థాయి మండలంలోని అన్ని పాఠశాలల్లో గల 14. నుఉడి 17 సంవత్సరాల లోపు బాల బాలికలకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తారు. మండలంలోని అన్ని పాఠశాలల నుండి సుమారు 300 మంది విద్యార్థులు ఈ క్రీడాంశాల్లో పాల్గొన్నారు.అనంతరం వాలీబాల్, కబడ్డీ, మరియు ఖో ఖో లలో నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు. క్రీడలను గెలుపు ఓటంలో సమానంగా స్వీకరించాలని అన్నారు ఈ క్రీడలు ప్రతి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు పర్వేజ్ పీఈటీలు కొండరవి, యాదగిరి, సుమలత, మనోహర్, దిలీప్, నరేష్, రాజు, శ్రీనాథ్, శ్రీలత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇల్లందుల కుమార్, ఎంపీటీసీ సంధ్య, ఎస్ఎంసి చైర్మన్ ఎల్లాచారి, దాతలు జయపాల్ రెడ్డి,రాజిరెడ్డి, అశోక్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలనీ అఖిలభారత మహిళా సంఘం ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్ అరుణ జ్యోత అన్నారు.శుక్రవారం రోజున అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జీవితచాత బచ్చన్నపేట మండల కేంద్రం చేరుకొని బచ్చన్నపేట మండల కేంద్రంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్ అరుణ జ్యోతి గారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి మహిళల పైన హింస హత్యలు అత్యాచారాలు దాడులు దౌర్జన్యాలు విపరీతంగా పెరిగాయని అన్నారు మహిళలపై చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వం మహిళల 33శాతం రిజర్వేషన్ 2024 లోను అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మహిళలకు మంత్రివర్గంలో ప్రాధాన్యతను లేకుండా పోయిందని అన్నారు మహిళా సమస్యలు పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉందని మహిళలు ఇండ్ల స్థలాలు ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నార నీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధి ఉంటే ఇందులేని నిరుపేదలకు 175 గజాల ఇంటి స్థలం ఇచ్చి కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల 50 వేలు నిర్మాణం చేయించాడని డిమాండ్ చేశారు ఇట్టి సమస్యలపై అక్టోబర్ ఐదున ఢిల్లీలో జరిగే ఐద్వా ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వెర్రి అహల్య జిల్లా కార్యదర్శి పేరు పందిళ్ల కళ్యాణి మోపు భవాని చీర రజిత చింతల శ్రీలత బూడిద అంజమ్మ దైద రాములమ్మ అల్లం శైలజ బుచ్చమ్మ శోభ జ్యోతి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామకు చేసిన అభివృద్ధి ఏమిటి..?

నవతెలంగాణ-జనగామ

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ జనగామ నియోజక వర్గంలో చేసిన అభివద్ధి ఏమిటని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ధర్మ బిక్షం పాల్గొని మాట్లాడుతూ 2015, 2021 సంవత్సరంలలో రెండుసార్లు మూడు జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇటు పట్టాభద్రులను, మరోపక్క నిరుద్యోగులను మోసం చేశారన్నారు.వారి ఓట్లతో గెలిచి సమస్యలు పరిష్కారం చూపకుండా ప్రగతి భవనం వరకే పరిమితం అయ్యారని మండిపడ్డారు నిరుద్యోగ భతి ఎందుకు ఇవ్వలేదని, కనీసం అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావన కూడా తీసుకురాకుండా ఉంటారని అన్నారు. ఎమ్మెల్సీ గా జనగామ నియోజక వర్గానికి చేసిన అభివద్ధి ఏమిటో ఆత్మ విమర్శ చేసుకొని జనగామ నియోజక వర్గంలో ఓటు అడగాలని అన్నారు. అభివద్ధి చేయకుండా నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం చూపకుండా ఓట్లు అడిగే అర్హత బి ఆర్ ఎస్ పార్టీకి లేదని అన్నారు. లక్షల రూపాయలు కోచింగ్ సెంటర్లో హెచ్చించి పరీక్షలు రాయగా పేపర్ లీకేజీ తో ఆందోళన చెందుతున్న నిరుద్యోగుల పట్ల పల్లా రాజేశ్వర్ రెడ్డి కనీస సానుభూతి చూపలేదన్నారు. ముఖ్యంగా నిరుద్యోగుల సమస్యకు పరిష్కారం చూపకుండా కేవలం రాజకీయం చేస్తే ప్రజలు తగినగుణపాఠం నేర్పుతారు అని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్, మండల నాయకులు సల్మాన్ ,నరేష్ ,రాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు పెంచిన వేతనాలు వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-జనగామ



మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను, పెంచిన వేతనాలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి సుంచు విజేందర్ డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వానికి ఇచ్చిన సమ్మె నోటీసు లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెను చుంచు విజయేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేదాకా ఈసమ్మె కొనసాగుతుందని తెలిపారు మధ్యాహ్న భోజన కార్మికులకు యూనిఫామ్స్ అందివ్వాలని , కనీస వేతనం 18000 నిర్ణయం అమలు చేయా లని ,ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షల రూపాయలు కల్పించాలని డిమా ండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకురాలు గంధమల్ల ఆదిలక్ష్మి జేబునిస ఎల్లమ్మ లీల రాణి భాగ్యలక్ష్మి రాజమణి శోభ గంగా మణి లక్ష్మీబాయి చంద్రకళ శ్రీలత స్వర్ణమ్మ కవిత తదిత రులతోపాటు 70 మంది హాజరయ్యారు.

గూడూరు గ్రామానికి అరుదైన గౌరవం

రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు

నవతెలంగాణ-పాలకుర్తి



చదువుల తల్లికి, స్వాతంత్ర సమరయోధులకు పుట్టినిల్లుగా పేరుగాంచిన గూడూరు గ్రామానికి మరో మారు అరుదైన గౌరవం దక్కింది. జనగామ జిల్లా పాలకుర్తి మండలం లోని గూడూరు గ్రామానికి చెందిన గుండె పరుశరాములు హనుమకొండలో ఎంబీఏ చదువుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గా పలు సేవా కార్యక్రమాల్లో ప్రతిభ కనబరుస్తూ జాతీయ సేవా పురస్కారాల అవార్డుకు ఎంపికయ్యాడు. జాతీయ సేవా పురస్కారాల అవార్డును రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పరుశరాములు శుక్రవారం అందుకోవడంతో గూడూరు గ్రామస్తులు ఆనందోత్సవాలతో హర్షం వ్యక్తం చేశారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి ఇందిర

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని కుందారం గ్రామానికి చెందిన పాలమాకుల నాగరాజు మరణించారు. వారి పార్థివ దేహానికి పూలమాలవేసిటిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనాపూర్ ఇన్చార్జి సింగపురం ఇందిర నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసారు. వీరితోపాటు మండల అధ్యక్షులు శివకుమార్, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి , స్థానిక ఎంపిటిసి రజిత -ఉపేందర్ , గ్రామ శాఖ అధ్యక్షులు అబ్బ సాయిలు , యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అనిల్ , మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ నీలం మోహన్ , మండల సీనియర్ నాయకులు నాగరాజు , నెల్లుట్ల గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్ నవబ్ పేట గ్రామ శాఖఅధ్యక్షులు సదానందం గౌడ్ , మండల యూత్ అధ్యక్షులు సంపత్ , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పరామర్శించడం జరిగింది.

10 ఏళ్లు మంత్రిగా చేయనిది ఇప్పుడు ఏం చేస్తావ్

గడపగడపకు కాంగ్రెస్

నవతెలంగాణ-లింగాలఘనపురం

కడియం శ్రీహరి పదిఏళ్లుగా మంత్రి గా ఉండి ఏం చేశావ్ ఇప్పుడు ఏం చేస్తావ్ ,తెలంగాణ రాష్ట్రం ఇస్తే పార్టీని విలీనం చేసి తెలంగాణ కు కాపలా కుక్కలాఉంటా అని మోసం చేసిన ద్రోహి కెసిఆర్ అని టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిరా విమర్శించారు. శుక్రవారం మండల లోని పటేల్ గూడెం గ్రామంలో గడపగడప కు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా వీధివీధిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామపంచాయతీ వద్ద గ్రామ ప్రజలను ఉద్దేశించి సింగపురం ఇందిర మాట్లాడుతూ కడియం శ్రీహరి తెలంగాణ ఏర్పడ్డాక ఉన్న కేసీఆర్ పార్టీ టిఆర్ఎస్ సంవత్సరాల క్రితం బి ఆర్ ఎస్ పార్టీగా 2023 ఎన్నికల తర్వాత విఆర్ఎస్ గా మారుతుంది. కావున గ్రామ ప్రజలకు తెలియజేయునది ఏమనగా 2023 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఈ ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ దళిత బడుగు బలహీన వర్గాల పేద మధ్యతరగతి కుటుంబీకులకు అందరికీ వర్తింప చేస్తామని మీ సమక్షాన తెలియజేస్తున్నాను. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు మండల అధ్యక్షులు శివకుమార్, యువజన రాష్ట్ర కార్యదర్శి దీలిప్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కో ఆర్డినేటర్ అనిల్ , మండల యూత్ అధ్యక్షుడు సంపత్, అశోక్, సందానదం ,బీమా రాజు , ఉపేందర్, రాజిరెడ్డి, భారతి , ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు అనుబంధ సంఘాల అధ్యక్షులు యువజన నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు మహిళా నాయకురాలు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లి అరాచక పాలన సాగిస్తున్నారు

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి నియోజకవర్గం లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అరాచక పాలనా సాగిస్తున్నారని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నారై ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతుకులను నొక్కాలని చూస్తే వీరనారి చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, షేక్ బందగి, ఎర్రం రెడ్డి లాంటి నాయకులు మళ్లీ పుట్టుకొస్తారని అన్నారు. రాష్ట్రంలో పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి లభిస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై దాడులు చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో వీరారెడ్డి దామోదర్ రెడ్డి, అల్లం ప్రతిపరెడ్డి, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి సలీం, రమేష్ నాయక్, యాకయ్య ఘనగాని రాజేందర్ గౌడ్ , గోనె దామోదర్ రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను పర్మినెంట్ చేసే వరకు సమ్మె...

నవతెలంగాణ-మరిపెడ

అంగన్‌వాడీ టీచర్లను, ఆయాలను పర్మినెంట్ చేసేంతవరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని అంగన్‌వాడీ టీచర్స్, వెల్ఫేర్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ అన్నారు. పెన్షన్, ఈఎస్ఐ లాంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె 19వ రోజు కొనసాగింది. దీక్షను ఆమె ప్రారంభించి మాట్లాడుతూ 19 రోజులుగా కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీల పోరాటం కొనసాగిస్తుండగా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని ఎద్దేవా చేశారు. సుప్రీంకోర్టు చెప్పినట్టుగా వారికి కనీసం రూ.26 వేల వేతనం ఉండాలని, కోర్టు చట్టాలు చెబుతుండగా ప్రభుత్వాలు అమలు చేయకుండా చట్టానికి తూట్లు పొడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాలలో అంగన్‌వాడీలను 12 రాష్ట్రాలలో ఉద్యోగులుగా గుర్తిస్తే తెలంగాణ రాష్ట్రం వెనకాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అండ్ హెల్పర్లు యూనియన్ మండల అధ్యక్షురాలు కుమ్మరి కుంట్ల జ్యోతి, ప్రాజెక్టు నాయకురాలు, సెక్టార్ లీడర్లు తదితరులు ఉన్నారు.

ఉద్యమకారులను ఆర్థికంగా ఆదుకోవాలి



నవతెలంగాణ-గార్ల

తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమకారులకు ప్రభుత్వం సముచిత స్థానం కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని మలిదశ ఉద్యమకారుల సంఘం నాయకులు భూక్య నాగేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషిం చినా ఉద్యమకారుల ను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక నెహ్రూ సెంటర్‌లో చేపట్టిన నిరహార దీక్ష శుక్రవారం 5వ రోజు కు చేరుకుంది. ఈ సందర్భంగా ఉద్యమకారులు మూతికి నల్ల రిబ్బన్ లు కట్టుకుని మౌన దీక్ష చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులకు నెలకు 25 వేల రూపాయల పెన్షన్, ఇండ్ల స్థలంతో పాటు గహ లక్ష్మీ క్రింద ఇండ్లు మంజూరు చేయాలని, నిరుద్యోగుల కు ఉద్యోగం కల్పిం చాలని డిమాండ్ చేశారు. ఈ దీక్ష లో ఉద్యమకారులు కె.జగదీష్,వై.రాజశేఖర్, జి.భద్రయ్య,సిహెచ్. గణేష్, సాగర్,వీరాస్వామి,యాకూబ్ పాషా,రుక్మారావు,యం.మహేష్ తదితరులు ఉన్నారు.

హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయం : ఎంపీ వద్దిరాజు

- రూ.15 కోట్లతో

రాంపురం బ్రిడ్జి పనులకు శంకు స్థాపన

నవతెలంగాణ-గార్ల

అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్ర ప్రజలకు అండగా నిలుస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం రానున్న ఎన్నికలలో గెలిచి హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరి సింగ్ నాయక్ లు అన్నారు. రాంపురం చెక్ డ్యాం పై 15 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన గార్ల -సీతంపేట బీటి రోడ్డు, పలు గ్రామాలలో నిర్మాణం చేపట్టే సీసీ రోడ్ల పనులను శుక్రవారం శంకుస్థాపన లు చేశారు. అనంతరం స్థానిక స్థానిక ఏవిఆర్ ఫంక్షన్ లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని గతంలో ఏ ప్రభుత్వం



చేయలేని విధంగా అనేక రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత సిఎం కేసీఆర్ దేనన్నారు. దేశంలోని ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత బిఆర్ ఎస్ పార్టీ కి దక్కు తుందని రైతు బంధు, రైతు భీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ,ఆసరా పెన్షన్ తదితర పథకాలను ద్వారా పేదలకు వేలకోట్ల రూపాయలు అందిస్తుందని చెప్పారు.ఇల్లందు నియోజకవర్గంలో కరెంటు, రోడ్లు, త్రాగునీరు, సాగునీరు, రహ దారుల అభివృద్ధికి రూ.18 వేల కోట్ల 60 లక్షల రూపాయలు తో అభివద్ధి చేయడం జరిగిందని చెప్పారు. నియోజక వర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేని కొన్ని రాజకీయ పార్టీలు అభివద్ధిని జీర్ణించుకోలేక బిఆర్ ఎస్ పార్టీపై తప్పుడు ప్రచారం నిర్వహిస్తున్నారని రానున్న ఎన్నికల్లో వారికి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అనంతరం స్థానిక సిహెచ్ సి హాస్పిటల్ లో డిజిటల్ ఎక్స్ రే పరికరాలను ప్రారంభించారు. స్థానిక రైల్వే స్టేషన్ ను పరిశీలించి స్టేషన్ అభివృద్ధి కి, పలు రైళ్ల నిలుపుదల చేసేందుకు కషి చేస్తానని సంబంధిత అధికా రులతో కలిసి హామీ ఇచ్చారు. తొలుత రాజ్యసభ సభ్యుడుగా మొదటిసారిగా గార్ల కు విచ్చేసిన రవిచంద్రకు గ్రామ శివారు నుండి అ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలుకుతూ బైక్ పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మూడ్ శివాజీ చౌహాన్, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, మోతీలాల్, జ్యోతి, భారతీ,బుజ్జి, జానకి రాణి, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, కో ఆప్షన్ సభ్యులు ఖదీర్, ఖమ్మం కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, కాపు సంఘం రాష్ట్ర నాయకులు పారా నాగేశ్వరరావు, మండల కార్యదర్శి పానుగంటి రాధాకష్ణ,నాయకులు ఎల్.భాస్కర్, భాస్కరరావు, నాయకులు బి మురళీ, వి వెంకటేశ్వర్లు,నరసింహ,శంకర్, హరిలాల్, బాలు,హరిసింగ్, సర్పంచులు, ఎంపీటీసీలు,కార్యకర్తలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.



నేడు జర్నలిస్టుల అభినందన సభ

నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మహబూబాద్ జిల్లా నూతన కార్యవర్గ అభినందన సభను మరిపెడ మండలం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారని, ఈ అభినం దన సభకు రాష్ట్ర యూనియన్ నాయకులు మరిపెడ కు రానున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు చిత్తనూరు శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మరిపెడలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో అభినందన సభ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అభినంద సభకు రాష్ట్ర అధ్యక్షులు నగులూరి శేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హీరావత్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు దొంతు రమేష్, రామ్ నారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు దాసరి కష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాడి పెళ్లి మధు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాజిరెడ్డి, వల్లాల వెంకటరమణ, కే కుమారస్వామి, గుంటి విద్యాసాగర్, బండి సంపత్, జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్, నార్లగిరి యాదగిరి, వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజ్, ప్రధాన కార్యదర్శి సదయ్య, మహబూబాద్ జిల్లా అధ్యక్షులు చిత్తనూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గాడిపెళ్లి శ్రీహరి, కోశాధికారి వెంకటరమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. దీంతోపాటు రాజకీయ ప్రముఖులు పక్షప్రతినిధులు వివిధ సంస్థల అధినేతలు, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కార్యవర్గ సభ్యులు, పాల్గొంటారని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గంధసిరి రవి, జిల్లా సహాయ కార్యదర్శి జిల్లా లచ్చయ్య, మండల అధ్యక్షులు షేక్ సత్తార్ పాషా, ప్రధాన కార్యదర్శి మచ్చ రాజేష్, కోశాధికారి పి చంద్రశేఖర్, గౌరవ సలహాదారులు రియాజ్ పాషా, కార్యవర్గ సభ్యులు తిరుమల రావు, వేణు, గోవర్దన్, అత్తర్ పాషా, అశోక్, లక్ష్మీ నారాయణ, శాన్ వాజ్, చింత వెంకటేష్, బోడ శ్రీనివాస్, తిరుపతి నాయక్, వెంకన్న, సురేష్, తదితరులు ఉన్నారు.



మత్స్యకారుల సంక్షేమానికి సీఎం కృషి

నవతెలంగాణ-తొర్రూరు

మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని పెద్ద చెరువులో జిల్లా మత్స్యశాఖ అధికారి అల్లు నాగమణి, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి తో కలిసి చైర్మన్ చేప విత్తనాలను వదిలారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడారు. ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం ఫలితాలు ప్రతి మత్స్యకారులు కుటుంబానికి చేరుతుందన్నారు. అర్హులైన ప్రతి మత్స్యకారుడికి సొసైటీలో సభ్యత్వం ఇచ్చేలా ప్రత్యేక డ్రైవ్‌లు ఏర్పాటు చేస్తామని సూచించారు. . ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జీనుగ సురేందర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్ గుగు లోత్ శంకర్, కర్నే నాగరాజు, దొంగరి శంకర్, రవి, జంప, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్, డీఎఫ్ సీఎస్ చైర్మన్ కొత్తూరు రమేష్, అలువాల సోమయ్య, సొసైటీ అధ్యక్షుడు శంకరబోయిన యాకన్న, ఉపాధ్యక్షుడు గంధం చంద్ర మూర్తి, నాయకులు ఉపేందర్, రవి, మల్లయ్య, గూబ రాము, రెడ్డబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్‌ల వినియోగాన్ని ప్రోత్సహించాలి

నవతెలంగాణ-పెద్దవంగర



పంటల సాగులో డ్రోన్‌ల వినియోగాన్ని వ్యవసాయ అధికారులు ప్రోత్స హించాలని ఎంపీటీసీల ఫోరం మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ బానోత్ రవీందర్ నాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేతిరెడ్డి సోమనర్సింహ రెడ్డి, రైతు జిల్లా సమన్వయ సమితి సభ్యులు జాటోత్ నెహ్రూ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని రెడ్డికుంట తండాలో కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్, నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ రామంతపూర్ వారి ఆధ్వర్యంలో రైతులకు వ్యవ సాయ సాగులో డ్రోన్ వినియోగం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రోన్ శిక్షణ అధికారులు బానోత్ రాకేష్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మాట్లాడారు. వ్యవసాయ క్షేత్రాలలో సూక్ష్మ పోషకాలను వ్యాప్తి చేయడానికి కూడా డ్రోన్ లను ఉపయోగించవచ్చునని తెలిపారు. సుస్థిర వ్యవసాయం కోసం రైతులు సాంకేతిక పరిజ్ఞానం వైపు అడుగులు వేయాలని సూచించారు. డ్రోన్ వినియోగం ద్వారా కూలీల ఖర్చులు తగ్గడంతో పాటుగా, సమయం ఆదా అవుతుందని పేర్కొన్నారు. పంటల దిగుబడి కూడా గణనీయంగా పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేతిరెడ్డి విక్రం రెడ్డి, వెంకటరామయ్య, ఏఈఓలు మానస, యశస్విని, రైతులు బానోత్ వెంకన్న, బానోత్ బొజ్జ, రామ్ సింగ్ నాయక్, బానోత్ సోమన్న, రాజారాం, బానోత్ బిక్షం నాయక్, హరి సింగ్ నాయక్, జమ్ల నాయక్, దస్రు నాయక్, సునీల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్తార్ పాష వర్ధంతి సభలు

నవతెలంగాణ-బయ్యారం

సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు అమరుడు ముఖ్తార్ పాషన్న 3వ వర్ధంతి సభలు జరుపాలని పార్టీ ఏరియా కమిటీ పిలుపులో బాగంగా శుక్రవారం మండలంలోని సుద్దరేవు, కోయగూడెం, కొత్త కంబాలపల్లి, పాత కంబాలపల్లి గ్రామాలలో పాష వర్ధంతి సభలను నిర్వహించడం జరిగింది. ఈ వర్ధంతి సభలలో పార్టీ బయ్యారం ఏజెన్సీ మండల కార్యదర్శి సనప పొమ్మయ్య పాల్గొని మాట్లాడుతూ. ఆయన మరణం పార్టీకి, ప్రజలకి తీరని లోటని, ఆయన ఏ ఆశయం కోసం పోరాడాడో ఆ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సబ్ డివిజన్, ప్రజాసంఘాల రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పూనెం చిన్నలింగన్న, సూర్నపాక రాంబాబు, గంగారపు భిక్షం, ధనసరి కుమారి, చింత కష్ణ, గలిగ భిక్షం, కుక్కమూడి జనార్ధన్, నర్సయ్య, నాగేశ్వరరావు, రామస్వామి, శేఖర్, సురేష్, సుధాకర్, ఖాసిం, బాటయ్య తదితరులు పాల్గొన్నారు.

'టెట్ పరీక్షలను రద్దుచేసి మరోసారి నిర్వహించాలి'

నవతెలంగాణ-తొర్రూరు

గత కొద్దిరోజుల క్రితం ప్రభుత్వం నిర్వహించిన టెట్ పరీక్ష లో 4 లక్షల 30 వేల మంది టెట్ పరీక్ష రాస్తే అందులో 3లక్షల మంది టెట్ లో అర్హత సాధించలేక పోయారని, రాష్ట్ర వ్యాప్తంగా కేవలం లక్ష మంది మాత్రమే అర్హత సాధించారని, మరోసారి టెట్ పరీక్ష నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ధర్మారపు పవన్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విశ్రాంతి భవనంలో టెట్ అభ్యర్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో గ్రూప్ 1పరీక్ష నిర్వహించి మూడు సార్లు రద్దుచేసి పరీక్ష కి 4నెలలు గడువు పొడిగించారని, గ్రూప్ 2పరీక్షకి మరో 2నెలలు గడువు పొడిగించారని, టెట్ పరీక్షకు ఎందుకు సమయం పొడిగించలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం 3 లక్షల మంది టెట్ అభ్యర్థుల జీవితాలతో చెలగాటం ఆడటం సరియైనది కాదు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గారె గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు నెమ్మది వెంకన్న, జిల్లా కోశాధికారి మహంకాళి అశోక్, మండల అధ్యక్షులు రాయిశెట్టి రాజశేఖర్, మండల ఉపాధ్యక్షలు బండ కిరణ్, టెట్ అభ్యర్థులు పాల్గొన్నారు.

తండాలను అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండలంలో ఇంటికన్నే , వెంకటగిరి (చంద్ర తండా), కేసముద్రం స్టేషన్ (బ్రహ్మంగారి తండా) ఉప్పరపల్లి గ్రామాలలో శుక్రవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ బీటీ రోడ్ల శంకు స్థాపనలు చేశారు. అదేవిధంగా గృహలక్ష్మి లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ కేసముద్రం మండలంలో అన్ని గ్రామాలలో సిసి రోడ్లు, బిటి రోడ్లు నిర్మాణం చేసి ప్రజల అడిగిన వెంటనే రోడ్లు వేయించి ప్రజల బాగోలు చూసుకుంటున్న ఎమ్మెల్యేకి మరొకసారి ఓటు వేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ ని శంకర్ నాయక్ ని గెలిపించాలని మరోమారు ప్రజలను కోరారు .అంతేకాకుండా కాంగ్రెస్ ,బీజెపి నాయకులు వచ్చి కల్లబొల్లి మాటలు చెప్పి మాయమాటలు చెప్తారు. మీరు ఏం చేశారని ప్రశ్నించాలని సూచించారు .అంతేకాకుండా మోసపోతే గోసపడ తామని ప్రజలను కోరారు . ఇంటి కన్నె గ్రామంలో 211.00 లక్షల రూపా యలతో ఇంటికన్నె నుండి బి.టి. రోడ్డు నక్కల గుట్ట తండా వరకు బి.టి.రోడ్డు నిర్మాణ పనుల, కేసముద్రం స్టేషన్ బ్రహ్మంగారి తండా నుండి ఒక కోటి 87 లక్షల రూపాయల బిటి రోడ్డు సబ్బికుంట వరకు, ఉప్పరపల్లి గ్రామం నుండి బ్రహ్మంగారి తండా



వరకు ఒక కోటి 50 లక్షలతో బీటీ రోడ్లను శంకుస్థాపన చేశారు ఆయా గ్రామాలలో లబ్ధిదారులకు గహలక్ష్మి పట్టాలను మహబూబాబాద్ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ చేతులు మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలోఎంపిపి వొలం చంద్ర మోహన్ ,జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి ,స్థానిక సర్పంచ్ సరిత - రమేష్ ,మాదారపు సత్యనారాయణ రావు, కేసంద్రం వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్ ,ఉప్పరపల్లి గ్రామ ఇన్చార్జి సర్పంచ్ ఎలబోయినన సారయ్య, కముటాం శ్రీను శ్రీ రామోజీ మహేశ్వర చారి, రవీందర్ రెడ్డి, సర్పంచ్ లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆస్పత్రి కోసం స్థల పరిశీలన: ఎంపీపీ

నవతెలంగాణ-నర్సింహులపేట

మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) కోసం రెవెన్యూ, వైద్య సిబ్బందితో కలిసి ఎంపీపీ టేకుల సుశీల యాదగిరిరెడ్డి శుక్రవారం స్థల పరిశీలన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సుమారు ఎకరం 10 గుంటల స్థలంలో రూ.1 కోటి 20లక్షలతో ఆస్పత్రి నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. మండలంలోని 22 గ్రామ పంచాయతీల ప్రజల సౌకర్యార్థం నూతన భవన నిర్మాణంను వచ్చేనెల 1న డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 28న మరిపేడలో నిర్వహించిన మంత్రి హరీష్‌రావు భారీ బహిరంగ సభను విజయవంతం చేసినందుకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. మండల ప్రజలు ఆస్పత్రి కోసం వివిధ పట్టణాలకు వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉండేదని, సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే రెడ్యా నాయక్ కృషితో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేముల రజిత రామ్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మెరుగు శంకర్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు రవి నాయక్, డిప్యూటీ డిఎంహెచ్వో మురళీధర్ రాజ్, తహసిల్దార్ వివేక్, ఎంపీడీవో భారతి, ఎంపీఓ సోమ్లాల్, సిహెచ్ఓ బాలాజీ, డాక్టర్ చైతన్య, డాక్టర్ అన్వేష్, హెల్త్ అసిస్టెంట్లు చలపతి, రమేష్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని ఎంపీకి వినతి

నవతెలంగాణ-గార్ల

అతి తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేలా కృషి చేయాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్,అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు నీలా దేవి లు కోరారు. మండల కేంద్రానికి అభివద్ధి పనుల శంకుస్థాపన నిమిత్తం వచ్చిన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజ్ రవిచంద్ర,స్థానిక ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా లకు శుక్రవారం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అధ్వర్యంలో నిరవధిక సమ్మె డిమాండ్ లను పరిష్కరించాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగస్వాములు అవుతూ అతి తక్కువ వేతనంతో అంగన్వాడి కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నామని, అంగన్ వాడీ కార్యకర్తలకు 26 వేల రూపాయల వేతనాన్ని,టిచర్లకు 10 లక్షలు,ఆయా లకు ఐదు లక్షల రూపాయల భీమా సౌకర్యం కల్పించాలని కోరారు.గత మూడు వారాల పాటు నిరవధిక సమ్మె చేస్తు న్నామని అంగన్ వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె పరిష్కరించడానికి సియం కేసీఆర్ దష్టి కి తీసుక వెళ్లాలని వినతి పత్రంలో కోరారు.వినతి పత్రం అందించిన వారిలో నాయకురాలు టి.పద్మ, వి.సుజాత, కె.వసంత,బి.కష్ణ కుమారి, రుక్కమ్మవిక్టోరియా తదితరులు ఉన్నారు.



సమస్యలు పరిష్కారించేంత వరకు సమ్మెను కొనసాగిస్తాం

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ ల సమస్యలను పరిష్కరించాలని లేని యెడల సమ్మెను విరమించకుండ సమస్యలు పరిష్కరించేంత వరకు కొనసాగిస్తామని సోషల్ మీడియా రాష్ట్ర ఇంచార్జ్ పిట్టల రవి అన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్ లో చేపడుతున్న నిరవధిక సమ్మెకు శుక్రవారం సంఘిబావం తెలిపి మాట్లాడారు.

అంగన్వాడీల నిరసన.. జాతీయ రహదారిపై వంటావార్పు

- సీపీఎం మండల కార్యదర్శి మహమ్మద్ యాకూబ్

నవతెలంగాణ-తొర్రూరు

అంగన్వాడీ ఉద్యోగులు 19 రోజులుగా తమ హక్కుల సాధన కోసం నిరసన, సమ్మె చేస్తుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన పడ్డ చందంగా ఉందని... కెసిఆర్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి అంగన్వాడీ ఉద్యోగులతో చర్చలు జరిపి వారి సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపాలని సిపిఎం మండల కార్యదర్శి ఎండీ యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అంగన్వాడీల హక్కుల సాధన కోసం 19వ రోజు నిరసన సమ్మెలో భాగంగా వరంగల్- ఖమ్మం ప్రధాన జాతీయ రహదారిపై వంటావార్పు కార్యక్రమం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తొర్రూరు మండల అధ్యక్షురాలు గండి శైలజ ఆధ్వర్యంలో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ వంటావార్పు కార్యక్రమానికి మద్దతు తెలిపిన సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డొనుక దర్గయ్య, బహుజన సమాజ్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం కార్యదర్శి ఈదునూరి ప్రసాద్ లతో కలిసి ఎండీ యాకూబ్‌లు మాట్లాడారు.అంగన్వాడీల డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలని కోరారు.లేని ఎడల అన్ని పార్టీలను ఏకం చేసి, అన్ని కార్మిక సంఘాలతో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహించడానికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు. రోడ్డుపై వంటావార్పు చేస్తుండగా స్థానిక తొర్రూరు రెండవ ఎస్సై రాంజీ నాయక్ సిబ్బందితో హుటాహుటిన వచ్చి అంగన్వాడీలకు మద్దతు తెలిపిన పార్టీల నాయకులకు అంగన్వాడీ ఉద్యోగులకు నచ్చజెప్పి నిరసన కార్యక్రమాన్ని విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తొర్రూరు మండల కమిటీ సభ్యుడు మర్క సాంబయ్య, సిఐటియు నాయకులు వెంకటేశ్వర్లు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు గూడెల్లి నారాయణ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కోశాధికారి సుకన్య, నాయకులు లలిత, పద్మారాణి, అంగన్వాడీ టీచర్లు సిహెచ్ శైలజ, సురేఖ, సాంబలక్ష్మి, లత, ఆయాలు రామతార, సుభద్ర, స్వరూప, ప్రమీల పాల్గొన్నారు.



అంగన్‌వాడీల భిక్షాటన

మహబూబాబాద్: అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గత 19 రోజులుగా తమ న్యాయమాల డిమాండ్ పరిష్కరించాలని సమ్మె నిర్వహించడం జరుగుతున్నది ఈ సమ్మెలో భాగంగా శుక్రవారం అంగన్వాడీ కార్యకర్తలు షాప్ షాప్ దగ్గరికి వెళ్లి బిక్షాటన చేయడం జరిగింది. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట నాగన్న, ఏఐటీయూసీ జిల్లా నాయ కులు నర్రా శ్రావణ్ మాట్లాడారు. అంగన్వాడీలు కోరే కోరికలు గొంతెమ్మ కోరికలు కాదని కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగ గుర్తిం చాలని ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని రిటర్మెంట్ అయిన టీచర్‌కి రూ.10 లక్షలు ఇవ్వాలని, ఆయాకు రూ.5 లక్షలు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని కోరారు. లేదంటే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి దార స్నేహిబిందు, ఎల్లారీశ్వరి, మల్లికాంబ, ఆండాలు, లలిత తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర: అంగన్‌వాడీ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని అంగన్వాడీ టీచర్స్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పసుల స్వరూప డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంగన్వాడీ ఉద్యోగులు శుక్రవారం వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తమ డిమాండ్లను పరిష్కరించాలన్నారు. లేదంటే రాబోయే రోజుల్లో ఉద్యమం మరింత ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. అంగన్‌వాడీ టీచర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు మంజుల, ఝాన్సీ, రేణుక, అంబిక, మమత, యాదమ్మ, యాకలక్ష్మీ, ఎల్లమ్మ, ఐలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



పెన్షనర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి : సీతారం

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ , రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ తూపురాని సీతారాం డిమాండ్ చేశారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు ఆరో తేదీన అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ పిఆర్సివేసి ఐఆర్ ప్రకటిస్తామని చెప్పి మాట తప్పారని అన్నారు. ఆరు నెలలు గడిచిన ఇంతవరకు ఏదీ ప్రకటించలేదని, మూడు డ్యూయల్ పెండింగ్ లో ఉన్నాయని, కొత్త పే స్కేల్ తో డి ఏ అమలు చేయాలని కోరారు. కార్పొరేట్ హాస్పటల్లో నగదు రహిత వైద్యం, 398 రూపాయల వేతనంతో అపాయింట్మెంట్ అయిన స్పెషల్ టీచర్లకు నేషనల్ ఇంక్రిమెంట్లు, పెన్షన్ బెనిఫిట్స్ అనుమతించాలన్నారు. ప్రభుత్వం తమ సమస్యలు పట్టించుకోని కారణంగా వచ్చే నెల 12వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద పెన్షనర్ల సమస్యలపై జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ అధ్యక్షుడు రాజయ్య, ప్రధాన కార్యదర్శి కే వెంకటాచారి, ఆర్థిక కార్యదర్శి నాగేశ్వర్, ఉపాధ్యక్షులు బికోజి రాములు, సోమయ్య, నిర్మల, వెంకటరెడ్డి, సాయి మల్లు, యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడుగా గుగులోతు బాలాజీనాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షునిగా మండలంలోని రతిరాం తండా గ్రామానికి చెందిన గుగులోతు బాలాజీ నాయకుడి నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి తెలిపాడు నూతనంగా ఎన్నిక కావడం పట్ల గ్రామస్తులు, పార్టీ నాయకులు అతనికి శాలవాతో ఘనంగా సత్కరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల తండాలో పుట్టిన బాలాజీనాయక్ పార్టీ పటిష్టం కోసం గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ యువకులను నిరంతరం పార్టీలో చేర్పించి ఒక క్రమశిక్షణ కార్యకర్తగా పనిచేస్తున్న బాలాజీనాయక్‌ను గుర్తించి ఈ పదవి అప్ప చెప్పటం పట్ల పార్టీ కార్యకర్తలు హర్ష వ్యక్తం తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీనాయక్ మాట్లాడుతూ తన నియమానికి సహకరించిన నాయిని సత్యపాల్‌రెడ్డి, కాసం లక్ష్మారెడ్డి, సాయిలు, దేవేందర్‌రెడ్డి, రావుల సతీష్, బండారు మల్లయ్య, శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, ఎస్కే నజీమ్, సాయిలు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సోమిరెడ్డి నియామకం

నవతెలంగాణ-నర్సింహులపేట

మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నర్సింహులపేట మండలం పెద్దనాగారం స్టేజ్ గ్రామానికి చెందిన బొబ్బ సోమిరెడ్డి శుక్రవారం నియామకమయ్యారు. ఆయనకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జేన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఆయన ప్రస్తుతం పెద్దనాగారం స్టేజ్ గ్రామ సర్పంచిగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కషి చేస్తానని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో, డోర్నకల్ లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు.

నవతెలంగాణ
5
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం | సెప్టెంబర్ 30, 2023 | www.navatelangana.com

తెలంగాణ గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎల్ల స్వామి గౌడ్

నవతెలంగాణ-గణపురం



తెలంగాణ గౌడ సంఘం భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా గణపురం మండలం ధర్మరావుపేట గ్రామానికి చెందిన నారగోని ఎల్ల స్వామిగౌడ్‌ను నియ మించినట్లు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరిగౌడ్ తెలిపారు. జిల్లా ప్రధాన కార్యద ర్శిగా ఎన్నికైన ఎల్ల స్వామి గౌడ్ శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. తనకు బాధ్యతలు అప్పగించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరిగౌడ్, జిల్లా అధ్యక్షులు మాటూరి రవీందర్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం నాయకులు ఏరుకొండ గణపతిగౌడ్, మండ రాజ్‌కుమార్‌గౌడ్, బొల్లెపల్లి సాంబయ్యగౌడ్, అశోక్‌గౌడ్, తదితరులు పాల్గొనారు.

సొసైటీలకు ఉచిత చేప పిల్లలు అందజేత

నవతెలంగాణ-గణపురం



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఉచిత చేప పిల్లలను గణపురం మండలం లోని అన్ని సొసైటీ సంఘాలకు జిల్లా మత్యశాఖ అధికారి రామిశెట్టి అవినాష్, మత్స్యశాఖ జిల్లా చీఫ్ ప్రమోటర్ చిలుకల పాణి ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య, ముదిరాజ్ జిల్లా డైరెక్టర్ చాడ కిష్టస్వామి, చెల్పూర్ సొసైటీ అధ్యక్షులు నీరటి రాజమల్లు, బస్వరాజుపల్లి సొసైటీ అధ్యక్షులు కట్ల మల్లయ్య, జిల్లా డైరెక్టర్లు, మత్స్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి



గ్రామాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో సౌకర్యాలు మెరుగుపడ్డాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. శుక్రవారం భూపాలపల్లి మండలం లోని రూరల్ గ్రామాల్లో రూ.13.32కోట్ల అభివృద్ధి పనుల కు శంకుస్థాపన చేశారు. ముందుగా రాంపూర్, గొల్ల బుద్ధా రం, దూదేకులపల్లి, పంబాపూర్, నాగారం గ్రామాల్లో గిరి జన అవాస గ్రామాలకు ఐటీడీఏ ఎస్‌టి ఎస్‌డిఎఫ్ నిధు లతో రాంపూర్ నుండి చికెన్‌పల్లి వరకు బీటీ రోడ్డు, దూదేకులపల్లి నుండి దునికేలమడుగు వరకు బీటీ రోడ్డు, రాజీవ్‌నగర్ నుంచి పంబాపూర్ వరకు బీటీ రోడ్డు,నాగారం నుండి కిష్టపూర్ వరకు బీటీ రోడ్డు, నాగారం నుంచి మినాజీపేట వయా గోళ్లబుద్ధరం తండా మీదుగా రాజునాయక్ కుంట వరకు బీటీ రోడ్డుతోపాటు అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు చేశారు. పంబాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ అదనపు గదులను ప్రారంభించారు. దీక్షకుంట గ్రామం నుంచి పంబాపూర్ వరకు, గొల్ల బుద్ధారం గ్రామం లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నాగారం గ్రామంలో పాల శీతలీకరణ కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ తరగతుల గదిని ప్రారభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ... గడిచిన 9 సంవత్సరాల్లో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ప్రత్యేక గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేశామన్నారు. నూతన గ్రామ పంచాయతీలకు భవనాలను నిర్మించిన ట్టు తెలిపారు. భూపాలపల్లి రూరల్ గ్రామాలకు ప్రభుత్వం అధిక నిధులు మంజూరు చేసిందన్నారు. పోడు భూమి సమస్యలను పరిష్కరిస్తున్నట్టు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 90శాతం పూర్తి పూర్తి చేశామని అన్నారు. చేసిన అభివృద్ధి చూసి రానున్న ఎన్నికల్లో ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, ఎంపీపీ లావణ్య సాగర్ రెడ్డి, సర్పంచులు పిన్‌రెడ్డి రాజిరెడ్డి, తాటి వెంకన్న, బంటు అనుష రమేష్, గుగులోతు జ్యోతి మాన్ సింగ్, పక్కల మాధవి మల్లయ్య, సురేష్, ఎంపీటీసీలు దార ప్రశాంతి, బొడ్డు సమ్మయ్యతోపాటు ఉపసర్పంచ్‌లు వార్డు సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి పుల్ల కరుణాకర్
- ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-భూపాలపల్లి

విద్యార్థులు ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, హద్దులు దాటితే తిప్పలు తప్పవని, సరదాలకి పోయి కష్టాలు కొని తెచ్చుకోవద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్ల కరుణాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో శుక్రవారం యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పి పుల్లా కరుణాకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... ర్యాగింగ్ నేరమని, ఎవరైనా ర్యాగింగ్ పాల్పడితే శిక్షా అర్హులు అవుతారని హెచ్చరించారు. విద్యార్థులు స్నేహపూర్వకంగా కలిసిమెలిసి విద్యానభ్యసించాలని కోరారు. ర్యాగిం గ్‌కు పాల్పడితే జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. వ్యసనా లకు బానిసై విద్యార్థులు బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచిం చారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజు దేవ్ డే, వైస్ ప్రిన్సిపల్ రఘు, చిట్యాల సీఐ వేణు చందర్, ఘనపురం ఎస్ఐ సాంబమూర్తి, డాక్టర్లు రాజేష్, ఆంజనేయ బాబు, ప్రత్యూష, మెడికల్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ సమాజానికి గ్రంధాలయాలు తోడ్పడతాయి

- జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఉత్తమ సమాజానికి గ్రంధాలయాలు తోడ్పడతాయని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంధాలయంలో జరిగిన వార్షిక బడ్జెట్ సమావేశానికి ఆయన హాజరై మాట్లా డుతూ.. గ్రంథాలయాలు అభివృద్ధి చెందాలంటే పన్ను వసూలు కావాలన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ నుండి రావాల్సిన గ్రంథాలయ పన్నును వెంటనే చెల్లించాలని మున్సిపల్ చైర్పర్సన్‌ను ఫోన్ ద్వారా కోరారు. ప్రస్తుతం అద్దె భవనం లో కొనసాగుతున్న గ్రంథాలయం త్వరలోనే సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తాత్కాలిక భవనంలోకి మారుస్తున్నట్టు చెప్పారు. గ్రంధాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి టి శ్రీలత, జిల్లా విద్యాశాఖ కార్యాలయ అధికారి కే లక్ష్మణ్, కమిటీ సభ్యులు పగడాల ఐలయ్య, వెన్నంపల్లి మహేష్, తైనేని స్వప్న, రేగుల రాకేష్, గ్రంథాలయ సిబ్బంది చంద్రమౌళి, సాంబయ్య, రవీందర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి గ్రామంలో చల్వాయి 3, 4 ,5 పోచంపల్లి, హాస్టల్ గడ్డ అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ టి అనంతలక్ష్మి మాట్లాడుతూ... బాలింతలు, గర్భిణీలు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు, పరిశుభ్రత పట్ల వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా అంగన్‌వాడీ సెంటర్ల పరిధి బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

19వ రోజు.. అంగన్‌వాడీల భిక్షాటన

నవతెలంగాణ-తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె 19వ రోజుకు చేరుకున్న సందర్భంగా అంగన్వాడీ యూనియన్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కురేందుల సమ్మక్క ఆధ్వర్యంలో శుక్రవారం భిక్షాటన చేసి వినూత్న నిరసన తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు జమున రాణి, జిల్లా నాయకులు జమ్ముల రమదేవి మాట్లాడుతూ.. 19 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ ఉద్యోగులు వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వంమొండిగా వ్యవహరించడం సరైంది కాదని విమర్శిం చారు. కనీస వేతనాలు అమలు చేయకుండా వారితో వెట్టిచాకిరి చేయించుకుం టుందని మండిపడ్డారు. ప్రభుత్వాలు అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్ ఆయాకు రూ.5లక్షలు, టీచర్ కు రూ.10 లక్షలు ఇవ్వాలని అన్నారు. అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, రిటైర్ అనంతరం వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రుక్మిణి, సుమలత, లక్ష్మి, ఆదిలక్ష్మి, వెంకటలక్ష్మి, అంగన్‌వాడీ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-వెంకటాపురం

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని బర్లగూడెం సర్పంచ్ కోరసా నరసింహమూర్తి డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట కొన్నిరోజులుగా దీక్ష చేస్తున్నారు. దీక్షా శిబిరాన్ని సర్పంచ్ నర్సింహా మూర్తి, పూనెం సాయి శుక్రవారాం సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించి మాట్లాడారు. అంగన్వాడీ లను శ్రమదోపిడి చేయడం సంక్షేమ ప్రభుత్వాల లక్షణం కాదని అన్నారు. వారికి చట్టం ప్రకారం కనీస వేతనం, ఈఎస్‌ఐ,పెన్షన్, ఉద్యోగ భద్రత లేదన్నారు. అసం ఘటిత కార్మికులు అందరూ ఏకం అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తమిళ నాడు, పాండిచ్చేరి, గోవా రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ లను ప్రభుత్వ ఉద్యో గులుగా గుర్తించినపుడు తెలంగాణ రాష్ట్రం లో ఎందుకు సాధ్యం కాదో తెలపాలని డిమాండ్ చేశారు. సుప్రీమ్ కోర్టు తీర్పుకు అనుగుణంగా కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ లకు గ్రాటిట్యూడ్ ఇస్తున్నారని అన్నారు. తెలంగాణ లో ఇవ్వడం లేదని నిలదీశారు. తెలంగాణ రాష్ట్రం లో అంగన్వాడీ లకు పే స్కేల్ లేక పోవడం, బేసిక్ వేతనం నిర్ణయించక పోవడంతో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్స్ కోసం ఆదివాసీ నవనిర్మాణ సేన మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. సీనియర్ నాయకులు పూనెం సాయి మాట్లాడుతూ మహిళలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే చూస్తున్నారని వాపోయారు. మంత్రి సత్యవతి రాథోడ్‌కు ఆమెశాఖ పై సరైన అవగాహన లేద న్నారు. పార్లమెంట్ లో మహిళా బిల్లు ప్రవేశ పెట్టినంత మాత్రాన దేశంలోని మహిళలు అంత అభివృద్ధి చెందినట్లు కాదన్నారు. గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు తెరవక పోవడంతో గర్భిణులు, బాలింతలకు పోషకాహారం పూర్తి స్థాయిలో అందక నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని కోరారు. కంతి వెంకటకృష్ణ, కుంజ మహేష్, కిరణ్, బాబు, శివ, రమేష్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శిచెన్నూరు రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్







ఆశా వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరిం చాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరి రమేష్ డిమాండ్ చేశారు. గత ఐదు రోజులుగా ఆశ వర్కర్లు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 5వ రోజుకు చేరుకోగా జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో ఆశ వర్కర్ల జీతాలు రూ.18 వేలు పెంచి ఫిక్స్ వేతనం చేయాలని, పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని పర్మినెంట్ చేయాలని కోరారు. ఆరు నెలల పీఆర్సి బకాయిలు ఇవ్వాలని, కరోనా రిస్క్ అలవెన్స్ 16 నెలలవి ఇవ్వాలని అఅన్నరు. నాణ్యమైన డ్రెస్సులు ఇవ్వాలని ఏఎన్ఎం జీఎన్ ఎమ్ ట్రెనింగ్ చేసిన ఆశ వర్కర్లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా నాయకులు ఆకుదరి రమేష్, చిలుముల రవి కుమార్, రాజేందర్, యూనియన్ అధ్యక్షురాలు కుమారి, సరిత, సునీత, వినోద, రామ, రజిత, శారద, విజయ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో జరిగే కేబినెట్‌లో చర్చించాలి

ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రవిగౌడ్

ములుగు : ఆశాల సమస్యలపై త్వరలోజరిగే కేబినెట్‌లో చర్చించాలని ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పిలుపు లో భాగంగా శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు చేపట్టారు. జిల్లా లోని 9 మండ లాల్లో 15 పీహెచ్‌సీల ఆశాలు ములుగు తహసి ల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ములుగులో చుంచు మంజుల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రవిగౌడ్ మాట్లాడారు. ఆశా లకు కనీసవేతనం నిర్ణయం చేసి ఆ పై పిఆర్సి ప్రకటిం చాలని అన్నారు. అర్హులైన ఆశాలకు ఏఎన్ఎం పోస్టుల్లో మొదటి ప్రియారిటీ ఇస్తామని ముఖ్య మంత్రి చెప్పి 5 సంవత్సరాలు గడిచిన ఇంతవ రకు అమలు చేయక పోవడం సమంజసం కాదని అన్నారు. ఇప్పటికైనా ఆశా ల సమస్య లు పరిష్క రించకుంటే సమ్మె విరమించేది లేదని అన్నారు. జిల్లా అధ్యక్షురాలు రత్నం నీలాదేవి, రమాదేవి, కవిత, సుధారాణి, రజిత, మమత, శ్రావణి, సమ్మక్క, ఈశ్వరి, సరిత, యశోద పాల్గొన్నారు.

మంగపేట : పనికి తగిన వేతనం ఇవ్వాలని కోరుతూ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఆశ వర్కర్లు చేపట్టిన నిరసనలు శుక్రవారం ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల మండల శాఖ అధ్యక్షు రాలు నాగమణి మాట్లాడుతూ కరోన విపత్తులో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలందించిన తమను ప్రభుత్వం విస్మరించడం తగదన్నారు. ప్రజారోగ్య పరి రక్షణలో శక్తి వంచన లేకుండా పని చేస్తున్న తమ న్యాయమైన డిమాండ్లను అం గీకరించే వరకు నిరసనలు ఆపబోమని హెచ్చరిం చారు. ఆశాల నిరసనకు సీఐటీయూ నాయకుడు రవి మద్దతును తెలిపారు. ప్రభుత్వం దిగివచ్చి ఆశా వర్కర్లకు కనీసవేతనం అమలు చేసే వరకు తమ మద్దతు ఉంటుందని అన్నారు. ఆశాలు కష్ణకుమారి, వజ్ర, వసంత కుమారి, స్వరూప, నళిని, శోభ, సుజాత, దేవేంద్రమ్మ పాల్గొన్నారు.

మల్హర్‌రావు : ఆశ కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన తాడిచెర్ల తహసీ ల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం ఐదోవ రోజు మండలంలోని ఆశాలు నిరవధిక సమ్మె చేపట్టారు. నిరంతరం ప్రజలకు అనేక సేవలు ఆశాలు అందిస్తున్నారని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ప్రతి పథకంలో సేవలంది స్తున్నారని, సమస్యలు పరిష్కరించాలని కోరారు.



ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులపై అదనపు కలెక్టర్ ఆరా...

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో ఎడ్లపల్లి గ్రామపరిధి జంగిడిపల్లిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులపై భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అరా తీశారు. పాఠశాలలో మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బం దులకు గురివుతున్నట్లు ఇటీవల ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, స్థానిక సర్పంచ్ జనగామ స్వరూప బాపు, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా దృష్టికి తీసుకెళ్లిన విషయం విధితమే. ఈ నెల 26న జిల్లా కలెక్టర్ భవేస్ మిశ్రా పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి మౌలిక వసతులు, విద్యాబోధనపై విద్యార్థు లను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం అదనపు కలెక్టర్ పాఠశాలను సందర్శించారు. పాటశాలలో పారిశుద్యం, తరగతి చెడిపో యిన ఫ్యాన్స్, విద్యుత్ సరఫరా కోసం వైరింగ్, బాలికల హాస్టల్ ఎంట్రీలో గేట్ తదితర మరమ్మతుల పనుల కోసం ఎస్టిమేషన్ వేసి పంపాలని పంచాయతీ రాజ్ శాఖ ఏఈ అశోక్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహమూర్తి, సర్పంచ్ జనగామ స్వరూప బాపు, ప్రిన్స్‌పాల్ దూడ వెంకటేశ్వర్లు, ఉపా ధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ దినోత్సవ పోటీలు విజయవంతం చేయాలి



- జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నవంబర్ మొదటి వారంలో జరిగే జాతీయ బాలల సైన్స్ దినోత్సవ సంద ర్భంగా ఏర్పాటు చేస్తున్న పోటీలను విజయవంతం చేయాలని జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి కోరారు. తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు ఎస్సీఈఆర్టీ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జిల్లాలోని బయోలాజికల్ సైన్స్, ఫిజికల్ సైన్స్ టీచర్లకు ఎన్సీఎస్సీ (జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్) అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ... పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని, సృజనాత్మ కతను, సైన్స్ దృక్పథాన్ని వెలికితీసేందుకు ఎన్సీఎస్సీ ఉపయోగపడుతుందని తెలిపారు. స్థానిక సమస్యలను తీసుకొని ఆ సమస్యలకు పరిష్కార మార్గాలను ప్రయోగాత్మకంగా, పరిశోధనాత్మకంగా పరిష్కరించే విధంగా విద్యార్థులను ప్రోత్సహించి, పరిశోధన పత్రాన్ని సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ లక్ష్మణ్, డిస్ట్రిక్ట్ అకాడమిక్ కోఆర్డినేటర్ కుమారస్వామి, డిస్టిక్ రిసోర్స్ పర్సన్ భజన నాయక్, రిసోర్స్ పర్సన్ టెక్నికల్ అసిస్టెంట్ రాంబాబు, ఫిజికల్ సైన్స్ ఫోరం అధ్యక్షులు బిల్లా రఘునాథరెడ్డి, బయోలాజికల్ ఫోరం జనరల్ సెక్రెటరీ రాధాకష్ణ, తదితరులు పాల్గొన్నారు.



జిల్లాస్థాయి టోర్నమెంట్‌కు ఫ్రాబెల్ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ఫ్రాబెల్ మోడల్ హై స్కూల్ విద్యార్థులు 67 ఎస్ జి ఎఫ్ జిల్లాస్థాయి టోర్నమెంటుకు ఎంపికైనట్టు పాఠశాల ప్రిన్సిపాల్ పబ్బ శివశంకర్ కరస్పాండెంట్ కృష్ణ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి డిస్ట్రిక్ట్ టోర్నమెంట్స్ 2023-24లో భాగంగా ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్ విద్యార్థులు ఆకుల సాయికృప అండర్-17 కోకో, శనిగరపు శ్రీవిద్య అండర్-17 కబడ్డీ లో వెన్నెల త్రివేణి, జి రాజ్ కుమార్ పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడల వల్ల మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయిలో ఆడి గెలుపొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు యాదగిరి, జగన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బుసాపురంలో గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక పూర్తి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని బుసాపురం గ్రామపంచాయతీ పరిధిలో గహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించి నట్లు సర్పంచ్ సింగం శ్రీలత చంద్రయ్య తెలిపారు. శుక్రవారం గహలక్ష్మి లబ్ధిదారులకు పంచాయతీ కార్యాలయంలో సంబం ధిత పత్రాలను అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీలత మాట్లాడుతూ గ్రామంలో అత్యధికంగా ఉన్న బీసీ జనాభా కు నాలుగు, ముస్లిం మైనార్టీలకు ఒకటి, ఓసి హాండీక్యాప్డ్ ఒకటి, ఎస్టీలకు రెండు, ఎస్సీకి ఒకటి చొప్పున కేటాయించడం జరి గిందన్నారు. లబ్ధిదారుల ఎంపిక పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం చేశారని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి అశోక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బండపల్లి కేదారి, ఉపాధ్యక్షులు సాంబయ్య, గుండేటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



పారదర్శకంగా లేదని మహిళల ఆందోళన

గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా లేదని శు క్రవారం చల్వాయి గ్రామ మహిళలు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన చేశారు. ఇండ్లు ఉన్నవారికి కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే లబ్ధిదారుల జాబి తాలో ఎంపిక జరిగిందని అన్నారు. అసలు నిరుపేదలకు అన్యాయం జరిగిందని అన్నారు. పూరి గుడిసె ఉన్నవారికి గృహలక్ష్మిలో చోటు దక్కలేదని, ఇల్లు ట్రాక్టర్లు ఉన్నవారికి పేరు రావడం ఏంటని ప్రశ్నించారు. గతంలో ఇల్లు కాలి పోయి సర్వం కోల్పోయిన బాధితులకు గృహలక్ష్మి లబ్ధిదారుల జాబితాలో పేరు రాకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా ఈ జాబితాను రద్దుచేసి గ్రామ సభలో అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.

ఆర్థిక,అక్షరాస్యత పై అవగాన

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ గ్రామీణ బ్యాంకు తాడిచెర్ల బ్రాంచ్ ఆధ్వ ర్యంలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యతపై ఎంవీ రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ కళాజాత ఆధ్వర్యంలో బ్యాంకు పథకాలపై, బ్యాంకు స్కీమ్స్‌పై, రైతులకు పంట రుణాలు, పొదుపు మహిళలకు పొదుపు రుణాలు, ఎడ్యుకేషన్ రుణాలు, తదిర రుణాలు, సామాజిక భద్రత పథకాలపై నగదు రహిత లావాదేవీలు, సైబర్ మోసాలపై పాటలు, మ్యాజిక్ షో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాం కు మేనేజర్ ఎస్. శ్రీనివాసరావు, సిబ్బంది, కళాజాత బృందం సభ్యులు రైతు సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

అప్రజాస్వామికంగా లబ్ధిదారుల ఎంపిక

- ప్రజా సంఘాల నేతలతో కాంగ్రెస్ పార్టీ ధర్నా

నవతెలంగాణ - ములుగు



అప్రజాస్వామికంగా గృహ లక్ష్మి, దళితబంధు పథకాల్లో లబ్ధిదారుల ఎంపిక జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయాన్ని ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి చాంద్ పాషా ఆధ్వర్యంలో ముట్టడించారు. యూత్ కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్ హాజరై మాట్లాడారు. మంత్రి తన్నీరు హరీష్ రావు ములుగు మెడికల్ కాలేజ్ శంకుస్థాపనకు వచ్చి దళిత బంధు, గహలక్ష్మి పథకాలు ప్రారంభించడం విడ్డూరమని అన్నారు. అధికార పార్టీ అడుగులకు మడు గులు వత్తుతున్న కలెక్టర్ వెంటనే గ్రామ సభ ద్వారా ఎంపిక చేసి ప్రజలను ఆదుకో వాలని అన్నారు. కలెక్టర్ వెంటనే విడుదల చేసిన జాబితాను తొలగించి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోకుంటే పోరాడుతామని, అవసరమైతే ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలకు ఉండే హక్కులు, ప్రతి పక్ష ఎమ్మెల్యేకు లేకుండా చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే సీతక్క గెలుపును ఆపలేమని, అధికారులతో ఇలాంటి దొంగ రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఎస్యూఐ అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, ఎల్లావుల అశోక్, ప్రజా సంఘాల నేతలు బిక్షపతి, దళిత నాయకులు రవి, రమేష్, రఘు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే పేదల అభివృద్ధి

- అబ్బాపూర్ లో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల ప్రచారం

నవతెలంగాణ - ములుగు



ములుగు మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్యారంటీ కార్డు ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి ఇంటిం టికి శుక్రవారం ప్రచారం చేశారు. మహాలక్ష్మి ద్వారా మహిళలకు నెలకు రూ.2500, గ్యాస్ సిలిండర్ రూ.500, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లకు రూ.5లక్షలు ఇస్తామని తెలిపారు.ఏటా వ్యవసాయ రైతులకు ఎకరానికి 15000 రూపాయలు, వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు రైతులకు వరి పంటకు ప్రతి క్వింటాల్‌కు రూ.500 బోనస్, విద్యార్థులకు యువకులకు విద్య భరోసా కార్డు ఐదు లక్షల ఇస్తామని తెలిపారు. వృద్ధాప్య పింఛను 4వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పది లక్షల రూపాయలు హాస్పిటల్లో ఉచిత వైద్యం చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రజల ఆశ 60 ఏళ్ల చరిత్రను తిరగరాసి తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ వార్డ్ మెంబర్లు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

తపాలశాఖ ఆధ్వర్యంలో మేరా మిట్టి- మేరా దేశ్

నవతెలంగాణ-గణపురం



కేంద్ర ప్రభుత్వం తపాల శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల త్యాగాలకు గుర్తుగా మండలంలోని మైలారం గ్రామంలో మేరా మిట్టి- మేరా దేశ్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. స్వాతంత్ర సమరయోధుడు గొర్రె స్వామి ఆయన కుటుంబ సభ్యులతో మేరా మిట్టి- మేరా దేశ్ , మట్టి కా నమన్ వీరోన్ కా వందన్, అమృత కలశ యాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ, మెయిల్ ఓవర్సీర్స్ నరేష్, సురేష్, మైలారం బీపియం శ్రీనివాస్ ఓల్లాల కష్ణ భూక్య విజయ్ తపాల శాఖ ఇన్స్పెక్టర్, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం | సెప్టెంబర్ 30, 2023 | www.navatelangana.com

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్



మండలంలోని కృష్ణరావుపేట గ్రామంలో శుక్రవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సూరారం బ్రాంచ్, హైదరాబాద్ ఎవి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత బృందంతో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. బ్యాంకు పథకాలు, స్కీమ్స్‌పై, రైతులకు క్రాఫ్ లోను, మహిళలకు పొదుపులోను తదితర రుణాలు, సామాజిక భద్రత పథకాల, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ అనిల్ కుమార్, ఫీల్డ్‌ఆఫీసర్ నవీన్‌కుమార్, బ్యాంకు సిబ్బంది సడవల్లి సత్యనారాయణ, కళాజాత బృందం సభ్యులు చిరంజీవి, మెజీషియన్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెలోనే ఉంటాం..

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు
అడప సంతోష్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని సీఐటీయూ జయశంకర్ భూపాలపల్లి జిలా ఉపాధ్యక్షులు అడప సంతోష్ అన్నారు. మహాదేవపూర్ మండలం కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మెలో శుక్రవారం ఆయన పాల్గొని మధ్యాహ్న భోజనం కార్మికుల యూనియన్ మండల అధ్యక్షురాలు కల్వపల్లి శారదతో కలిసి మాట్లాడారు. 2022 మార్చి 15న ముఖ్యమంత్రి అసెంబ్లీలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రస్తుతం పొందుతున్న వేతనంపై అదనంగా 2000 రూపాయలు పెంచనున్నట్లు ప్రకటించి జీఓ 8 విడుదల చేశారన్నారు. కానీ కార్మికులు పెరిగిన జీతం ఇంతవరకు ఇవ్వలేదన్నారు. పెండింగ్ బిల్లులు కూడా విడుదల చేయలేదని, దీంతో వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పెరిగిన వేతనాలకు బడ్జెట్ కేటాయించి చెల్లించాలని, పెండింగ్ బిల్లులు, గుడ్లకు అదనంగా బడ్జెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త మెనూకి అదనపు బడ్జెట్ కేటాయించాలన్నారు. లేదంటే పాత మెనూ కొనసాగించాలని, ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు మల్లమ్మ, పార్వతి, చిర వెంకటమ్మ షకీరా, సుజాత, పద్మ, కోట పద్మ, పోషక్క, సరోజన, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



సింగరేణి ఓసీ-త్రి ప్రభావిత ప్రాంతాలకు నష్టపరిహారం చెల్లించాలి : సమ్మయ్యనాయక్

నవతెలంగాణ-భూపాలపల్లి

సింగరేణి ఓసి త్రీ ప్రభావిత ప్రాంతాలైన గుర్రంపేట మాధవరావుపల్లి పెద్దాపూర్ బౌసింగ్‌పల్లి తదితర గ్రామాలను తరలించి నష్టపరిహారం చెల్లించాలని భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు పోరిక సమ్మయ్య నాయక్ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంతో పాటు సింగరేణి జీఎం కార్యాలయంలో వేరువేరుగా వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సింగరేణి కేటీకే ఓసీ-3 ప్రాజెక్ట్‌లో బాంబ్ బ్లాస్టింగ్‌ల వల్ల ఇబ్బందులు పడుతున్నామన్నారు. దుమ్ము, ధూళితో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాంబ్ బ్లాస్టింగ్ వలన ఇండ్ల యొక్క గోడలు బీటలు వారి ఇండ్లలో నివసిస్తున్న ప్రజలు బయాందోళనకు గురవుతున్నారన్నారు. డేంజర్ జోన్లఓ ఉన్న గ్రామాల ఇండ్లు, భూములు తీసుకొని నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నార్లపురం రామచందర్ చెరుకు కుమార్, నార్లపూర్ రంగయ్య ధారావత్ సమ్మయ్య మరాటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

భూనిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలి

నగరంపల్లి సర్పంచ్ ఆలూరి కుమారస్వామి

నవతెలంగాణ-గణపురం

సింగరేణిలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని,కానీ, సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు భూ నిర్వాసితులు కాని వారి వద్ద డబ్బులు తీసుకొని ఉద్యోగాలు అమ్ముకుంటున్నారని నగరంపల్లి సర్పంచ్ ఆలూరి కుమారస్వామి ఆరోపించారు శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కన్నతల్లి లాంటి భూములను సింగరేణిలో పోగొట్టుకుంటే అధికారులు దాన్ని ఆసరా చేసుకొని భూ నిర్వాసితుల కాకుండా బయట వ్యక్తులకు ఉద్యోగాలు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని సింగరేణి అధికారులను నిలదీయగా ఒక్కొక్క గ్రామంలో ఒక్కొక్క సర్పంచిని పిలిపించుకొని బ్రతిమిలాడుతున్నట్లు తెలిపారు. ఈ విషయంలో విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. సింగరేణి ఉద్యోగాల విషయంలో విజిలెన్స్ విచారణ చేపట్టాలన్నారు. నగరంపల్లి గ్రామంలో 30 ఎకరాల భూమి తీసుకోలేదని, ఆ భూమిలో వర్షం మూలంగా సింగరేణి మట్టి మొత్తం ఆ భూమిలోకి వెళ్లి ఇసుక మేటలు పెట్టాయన్నారు .30 ఎకరాల భూమిని సింగరేణి అధికారులు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే సింగరేణి ఆఫీస్ ముందు ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ - ములుగు

వెంకటాపూర్ మండల కేంద్రం బీసీ కాలనీకి చెందిన మండ రమ, అదే కాలనీకి చెందిన రాగుల సమ్మయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. శుక్రవారం బాధిత కుటుంబాలను సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ పరామర్శించారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు కుటుంబాలకు 50 కేజీల చొప్పున బియ్యం అందించారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



మంజునాథపురం కాలనీ అభివృద్ధి కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని మంజునాథపురం కాలనీవాసులు కాలనీ అభివృద్ధి కోసం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. మూడు సంవత్సరాలుగా కాలనీలో మట్టి వినాయకుడితో భారీ స్థాయిలో ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా, కాలనీ అభివృద్ధికి పర్యావరణాన్ని కాపాడుకోవాలనే దృక్పథంతో కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు కాలనీ వాసులు తెలిపారు. నూతన కార్యవర్గం అధ్యక్షులు గా నరెడ్ల సంజయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా కంబాల రవి, ప్రధాన కార్యదర్శి దిడ్డీ రాజ్ కుమార్, కోశాధికారి కొత్తపల్లి బాబురావు, సహాయ కార్యదర్శి బండి కిషన్‌ను ఎన్నుకున్నారు. కాలనీవాసులను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

నాపై కుట్రలు పన్నుతున్నారు : పుట్ట మధు

నవతెలంగాణ-మహదేవపూర్

నాపై కుట్రలు పన్నుతున్నారని మాజీ ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మెన్ పుట్ట మధు అన్నారు. మహాదేవపూర్ ఉమ్మడి మండలంలోని ముకునూర్ గ్రామంలో శుక్రవారం మొదలైనా పాదయాత్ర నీలంపల్లి, దమ్మూర్, బూరుగుడెం, సర్వాయి పేట్, పలిమెల, బోడాయిగూడెం, పంకెన, లెంకలగడ్డ గ్రామాలలో పుట్ట మధు పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఐదేండ్లుగా సేవచేస్తే ఓర్వలేక దిగజారిపోయి కొందరు కుట్రలు పన్నుతున్నారని అన్నారు. కాంగ్రెస్ అరవై యేండ్ల పాలనలో పలిమెల అభివృద్ధి చెందలేదని, పలిమెల మండలం అయిన తరువాత తాను రోడ్లు, బ్రిడ్జిలు నిర్మించానని అన్నారు. మళ్ళీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీ హర్షిని, మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, మండల నాయకులు జవ్వాజి తిరుపతి, చల్లా తిరుపతి, కాళేశ్వర దేవస్థానం చైర్మన్ లింగం పల్లి శ్రీనివాస్ రావు పలిమెల బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాయిలు

నవతెలంగాణ-డెస్క్

నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. శుక్రవారం కాటారం మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బందు సాయిలు పాల్గొని మాట్లాడారు. నాలుగు మండలాల కేంద్రంగా కాటారం ఉందని, ఎంతోమంది పేద ప్రజలు ఇక్కడ నివసిస్తున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో చిన్న, సన్నకారు రైతులు, వ్యాపారులు, జీవనం సాగిస్తున్నారని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగిపోవడంతో అటు సరుకులను కొనుక్కోలేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. కనీసం ఇల్లు కట్టుకోవడానికి గజం జాగలేక పేద ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలలో భాగంగా ఇల్లు లేని నిరుపేదలకు కేంద్రం రూ.10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొలం రాజేందర్, పార్టీ మండల కార్యదర్శి శ్రీకాంత్, మహేందర్, బొడ్డు కిషోర్, శ్రీలత, గణేశ్వరి, మల్లేశ్వరి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఆశాల డిమాండ్లు పరిష్కరించాలి : సీఐటీయూ

నవతెలంగాణ-వెంకటాపురం

తమ డిమాండ్లు పరిష్కారం చేయాలని కోరుతూ ఆశావర్కర్లు ఐదు రోజులుగా విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్నారు. వారి సమస్యల పై కనీసం స్పందించలేదు. దీంతో శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి కట్ల నరసింహాచారి హాజరై మాటాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆశ వర్కర్ల రాష్ట్ర నాయకులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారికి కనీస వేతనం నెలకు రూ. 18000వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, పెండింగ్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు వాయిలాల పోశాలు, ఆశా వర్కర్ల నాయకులు పూర్ణ ,రాధ, దేవమ్మ, సుహాసిని ,తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టును ఆశ్రయించిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు

ములుగు నియోజకవర్గం అభివృద్ధికి నిధుల విడుదల చేయడంలో అధికార పార్టీ వివక్ష చూపుతోందని హైకోర్టును ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క ఆశ్రయించారు. నియోజకవర్గ అభివృద్ధి (సీడీఎఫ్) నిధుల విడుదల విషయంలో మంత్రి ప్రమేయం చట్ట విరుద్ధం అని కోర్టును ఆశ్రయించగా ప్రభుత్వం వెంటనే అక్టోబర్ 9 వరకు సమాధానం చెప్పాలని ఆదేశాలు జారీ చేసింది.

సత్ప్రవర్తన కోసం వ్యక్తి బైండోవర్ విడుదల

నవతెలంగాణ-గోవిందరావుపేట

వ్యక్తి సత్ప్రవర్తనకై బైండోవర్ చేసి వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేసినట్లు పస్రా ఎస్సై షేక్ మస్తాన్ తెలిపారు. శుక్రవారం పసర ఎస్సై షేక్ మస్తాన్ కథనం ప్రకారం చల్వాయి గ్రామానికి చెందిన ధారావత్ రంజిత్ పై గతంలో పోలీసు కేసులు నమోదయ్యాయని, అతనిలో సత్ప్రవర్తన తీసుకురావడానికి అదుపులోకి తీసుకొని బైండోవర్ చేసి మండల తహసీల్దార్ ముందు హాజరు పరిచి వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశామని తెలిపారు.

మనస్తాపంతో మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-మంగపేట

కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది ఓ మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కమలాపురం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం... కమలాపురం గ్రామానికి చెందిన ఎర్ర మనెమ్మ(540 కుటుంబంలో జరిగిన గొడవలకు మనస్తాపం చెంది గురువారం రాత్రి పది గంటల సమయంలో ఇంటి ఆవరణలో ఉయ్యాలకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పాముకాటుకు ఆదివాసి రైతు మృతి

నవతెలంగాణ -తాడ్వాయి

పాముకాటు గురై ఆదివాసి రైతు మృతి చెందిన సంఘటన ములుగు జిల్లా తాడ్వాయి మండలం పంభాపూర్ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన పాయం నారాయణ(48) నీరు పెట్టడానికి వెళ్లిన నారాయణను చేనులో పాము కరిచింది. దీంతో అపస్మారస్థితిలో పడిన ఆయనను కుటుంబ సభ్యులు గమనించి హుటాహుటిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఆ సమయంలో ములుగు జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య అక్కడే ఉండడంతో జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రంజిత్ వైద్యం అందించారు. అయినా పరిస్థితి విషమించి మృతి చెందాడని వైద్యులు తెలిపారు.

మహిళలకు మెరుగైన ఆరోగ్య సౌకర్యాలు

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రభుత్వం జిల్లా యంత్రాంగం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం ఇల్లందు క్లబ్ హౌస్ లో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డితో కలిసి ఏఎన్ఎంలకు ఉచిత స్కూటీలు, ఆశా కార్యకర్తలకు వంట వస్తువుల సెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ.... జిల్లాలో ఉన్న 644 అంగన్‌వాడీ కేంద్రాలకు 4 కుర్చీలు, గుడ్లు భద్రపరిచేందుకు ర్యాకులు పంపిణీ చేశామని, రూ.10 కోట్లతో 2 అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేశామని తెలిపారు. వైద్యరంగంలో మన జిల్లా మంచి పురోగతి సాధించిందని, వచ్చే 6 నెలల కాలంలో సబ్ సెంటర్ల నిర్మాణం పూర్తి చేసుకుంటామని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించే సమయంలో రేగొండకు దేశంలోనే అత్యధికంగా మార్కులు వచ్చాయని అన్నారు. ప్రతి మంగళవారం ఐదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆరోగ్య మహిళా కేంద్రాల నిర్వహిస్తున్నామని అన్నారు. గర్భిణీలకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఉన్న 200 ఆశా కార్యకర్తలకు త్వరగా వంట చేసుకునేందుకు వీలుగా రైస్ కుక్కర్, లంచ్ బాక్స్, మిక్సర్, తో కూడిన వంట వస్తువుల కేట్ ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. 20 మంది ఏఎన్ఎంలకు ఉచితంగా స్కూటర్లు పంపిణీ చేస్తున్నామని మిగిలిన ఏఎన్ఎమ్‌లకు దశలవారీగా స్కూటర్ల పంపిణీ చేస్తామని తెలిపారు. మహిళలలో అనేమియా తగ్గించేందుకు కృషి చేయాలని, టీబీ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. జిల్లాలో ఎక్కడ గర్భిణీ స్త్రీలు పిల్లలు చనిపోకుండా చర్యలు తీసుకోవాలని, మహిళా ఆరోగ్యం పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ... భూపాలపల్లి జిల్లాలో విద్యా వైద్యరంగంతోపాటు అనేక రంగాల్లో జిల్లాను అద్భుతంగా పురోగతి సాధించడంలో కలెక్టర్ కీలక పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు. వైద్యరంగంలో రాష్ట్రం మంచి పురోగతి సాధించడంలో ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి ప్రోత్సాహ మందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకు న్నామని అన్నారు. ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం ఎవరు అడగకముందే 2 సార్లు జీతాలు పెంచిందని ఆశా కార్యకర్తల కోరికలను సీఎం కేసీఆర్ కచ్చితంగా నెరవేర్చుతారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగిందని అన్నారు. సబ్ సెంటర్ లో ఎంబీబీఎస్, ఆయుర్వేద వైద్యులు అందుబాటులో ఉంచుతామని, 6 నెలలో సబ్ సెంటర్‌ల నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ వెంకట రాణి సిద్ధు, జెడ్పీ వైస్ చైర్మన్ కే. శోభ, జిల్లా వైద్య అధికారి, డా.శ్రీరామ్, వైద్యులు, వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి
కాంగ్రెస్ నుంచి 80 మంది చేరిక

నవతెలంగాణ- తాడ్వాయి



ముఖ్యమంత్రి కేసీఆర్ రుణం తీర్చుకోవాలని, కారు గుర్తు కు ఓటు వేసి ములుగులో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త పట్టుదలతో పనిచేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి పిలుపునిచ్చారు. శుక్రవారం కౌశెట్టివాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ వట్టం సావిత్రి బాలరాజు, 80 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడి నాగజ్యోతి వారికి కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ములుగు గడ్డ నుండి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి కేసిఆర్‌కు బహుమానంగా ఇవ్వాలని అన్నారు. అందరూ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి ములుగు గడ్డపై ఈ సారి బిఆర్ఎస్ జండా ఎగర వేయాలని తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దండగల మల్లయ్య, మాజీ మేడారం ఉత్సవ కమిటీ చైర్మన్ కొర్నెబెల్లి శివయ్య, ఉపసర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి, మండల ఉపాధ్యక్షులు చల్ల రజనీకాంత్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షులు నూశెట్టి రమేష్, మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ రేగ నరసయ్య, యూత్ అధ్యక్షులు డేగల సలేందర్, సిద్దబోయిన వసంతరావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంప్ ఏర్పాటు

నవతెలంగాణ-మహదేవపూర్

గణేష్ నిమజ్జనం సందర్భంగా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం మెట్‌పల్లి గోదావరి బ్రిడ్జి వద్ద శుక్రవారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారికీ మందులు పంపిణీ చేశారు. డాక్టర్ సుస్మిత,రఘురామ్, హెల్త్ సూపర్ వైజర్ మాశుక్ అలీ, సమ్మక్క, హెల్త్ అసిస్టెంట్ రాజ రమణయ్య, సత్య నారాయణ, సమ్మయ్య, రవీందర్, ఏఎన్ఎం రాజమణి; కాంటిజెంట్ వర్కర్స్ శ్రీనివాస్, హిమనియల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హారతి కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్

దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు ప్రతి నెల పౌర్ణమి రోజున గోదావరి నదీ హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శుక్రవారం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి దేవస్థానం నుండి మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో, కోలాటం ప్రదర్శనలతో గోదావరి నది వద్దకు వెళ్లి గోదావరి నదీ హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహన అధికారి ఎస్ మహేష్, కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత, ఆలయ ధర్మకర్తలు అడప సమ్మయ్య, కామిడి రామ్‌రెడ్డి, శ్యామ్ సుందర్‌దేవ్డా ప్రశాంత్‌రెడ్డి, అర్చకులు, వేద పండితులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీజేపీ మండల ట్రెజరీగా ఎస్‌కే చాంద్ పాషా

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల బిజెపి పార్టీ మండల ట్రెజరీగా మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన షేక్ చాంద్ పాషా ను నియమిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షులు కన్నం యుగేంధర్, నియామకం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు రాష్ట్ర నాయకులు చంద్రపట్ల సునీల్ రెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్‌రావు ఆదేశాల మేరకు ముడితనపెల్లి ప్రభాకర్ షేక్ చాంద్ పాషాకు శుక్రవారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా చాంద్ పాషా మాట్లాడుతూ.. మండలంలో బిజెపి పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. తనపై నమ్మకంతో కోశాధికారిగా నియమించినందుకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

కాటాపూర్ ప్రైవేట్ క్లినిక్, ల్యాబ్ లను పరిశీలించిన జిల్లా వైద్యాధికారి అప్పయ్య

నవతెలంగాణ- తాడ్వాయి



పేద రోగుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్న సమాచారం మేరకు శుక్రవారం ములుగు జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య మండలంలోని కాటాపూర్ ప్రైవేట్ క్లినిక్లను, ల్యాబ్‌లను పరిశీలించారు. ల్యాబ్ నిర్వహిస్తున్న వారు ఎలాంటి టెస్టులు (మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, రక్త కణాలకు సంబంధించిన) చేసిన 900 రూపాయల కంటే మించరాదని, అధిక ఫీజులు వసూలు చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాలలో ఆర్ఎంపి, పిఎంపీలు ప్రధమ చికిత్స మాత్రమే చేయాలని సూచించారు.

కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ములుగు జిల్లా వైద్యాధికారి అల్లెం ముప్పయ్య శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో స్టోర్ రూమ్, మెడిసిన్ రూమ్, హాజరు రిజిస్టర్లు, ల్యాబ్ లను పరిశీలించారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కువ వస్తాయని, వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులను ఆయన దగ్గరుండి పరీక్షించి మందులు అందించారు. రోగులను ప్రైవేట్ ల్యాబ్ లకు పంపిస్తున్నారని, వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వాలని సూచించారు. వైద్యాధికారి మల్లప్పయ్య తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో పాము కాటు గురైన పంబపూర్ గ్రామానికి చెందిన పాయం నారాయణ అనే ఆదివాసి రైతు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాగా చికిత్స అందించారు. చివరికి సీపీఆర్ కూడా నిర్వహించినప్పటికీ పరిస్థితి విషమించి రైతు మృతి చెందాడు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో విద్యుత్తు నీటి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు.

ఇసుక లారీలతో ఇక్కట్లు తప్పవా ?

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఇసుక లారీలతో ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు ప్రాణం అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్న పరిస్థితి. అధిక లోడుతో వెళుతున్న ఇసుక రోడ్లు ధ్వంసం కావడమే కాక చిన్నపాటి చెరువులు,కుంటలుగా గుంతలమయం అవుతున్న పరిస్థితి. మండలంలోని మల్లారం ఇసుక క్వారీల్లో లోడింగ్ అవుతున్న ఇసుక లారీలు ప్రదాన రోడ్డుపై పరదాలు, కట్లు చేయడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులకు గురివుతున్నట్టు వాపోతున్నారు. శుక్రవారం మల్లారం ఓక పార్థివ దేవాన్ని దహన సంస్కారాలకు తీసుకపోయే క్రమంలో రోడ్డుపై పాడే సైతం వెళ్లకుండా ఇసుక లారీలు రోడ్డుపై పరదాలు, కట్టు వేయడంతో మృతుడి బంధువులు నానా తంటాలు పడ్డారు. లారీలను ప్రక్కకు జరపాలని వేడుకున్నా తీయకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు ఇసుక లారీలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



మత్స్యకారుల అభివృద్ధి కోసమే....

ఉచిత చేప పిల్లలు పంపిణీ : మత్స్యశాఖ కమిషనర్ లచ్చిరాం నాయక్

నవతెలంగాణ -ములుగు

మత్స్యకారుల అభివృద్ధి కోసమే ఉచిత చెప పిల్ల పంపిణీ ప్రభుత్వం చేపట్టిందని మత్స్యశాఖ కమిషనర్ లచ్చిరాం నాయక్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం 2023-24 సంవత్సరానికి ములుగు మండలం జాకారం ఊరచెరువులో 100 శాతం సబ్సిడీతో శుక్రవారం 42,500 కట్ల, రోహు, మ్రిగాల చేపపిల్లలు వదిలారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ వెంకన్న, జాకారం సర్పంచ్, ఎంపీటీసీ, మత్స్య పారిశ్రామిక సహకర సంఘము లి.జాకారం, అధ్యక్షులు దండేబోయిన రఘుపతి, సంఘ సభ్యులు, ఆత్మ చైర్మెన్ చక్రపాణి, పి.శ్రీపతి, జిల్లా మత్స్య శాఖ అధికారి,బి కృష్ణ,మౌనిక, పి శివ రామ కృష్ణ, మత్స్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అక్టోబర్ 1న గౌడ గర్జన సభ

తెలంగాణ గౌడ సంఘం

నవతెలంగాణ - ములుగు

గౌడ గర్జన సభను విజయవంతం చేయాలని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్ పిలుపునిచ్చారు. ములుగు జిల్లా జంగాలపల్లి కేంద్రంలో గౌడ గర్జన సభ పోస్టర్ ను తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం యాదగిరి గౌడ్ మాట్లాడుతూ అక్టోబర్ 1వ తేదీన ఆర్ట్స్ , సైన్స్ కాలేజ్ గ్రౌండ్స్ లో జరిగే గౌడ గర్జన సభకు గౌడ కులస్తులు అన్ని గ్రామాల నుండి తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాల గౌడ సంఘాల జేఏసీ కన్వీనర్ పులి శ్రీనివాస్ గౌడ్, కో కన్వీనర్ నకరకంటి మోహన్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు ముషీకుట్ల మొండయ్యా గౌడ్, జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్, కూనూరు అశోక్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు జనగాని శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, కత్తి మొగిలి గౌడ్, బోడిగే బిక్షపతి గౌడ్, వేముల వేణు గౌడ్, వీరగోని రవి గౌడ్, భీమాగాని ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
హనుమకొండ
శనివారం | సెప్టెంబర్ 30, 2023 | www.navatelangana.com

ప్రతిమ రిలీఫ్ ఇనిస్టిట్యూట్ త్రీ కె రన్ ర్యాలీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ప్రతిమ రిలీఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సెన్స్ వారి ఆధ్వర్యంలో ములుగు క్రాస్ రోడ్ నుండి హనుమకొండ చౌరస్తా మీదుగా పబ్లిక్ గార్డెన్ వరకు త్రీ కే రన్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ త్రీకే రన్ ర్యాలీలో ప్రతిమ రిలీఫ్ మెడికల్ కాలేజ్ ఫార్మసీ కాలేజ్ నర్సింగ్ కాలేజీ యాజమాన్యం డాక్టర్ టి.రమేష్ మాట్లాడుతూ వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఇంతటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది దీనిని నగర ప్రజలందరూ కూడా వినియోగించుకోవాలన్నారు. మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కనీస వ్యాయామం చేయకపోవడం, చెడు అలవాట్లు, మానసిక ఒత్తిళ్లు వంటివి గుండె జబ్బులకు కారణం అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.ప్రతిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో హనుమకొండ చౌరస్తా నుంచి పబ్లిక్ గార్డెన్ వరకు 2కే రన్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఫ్రీ హెల్త్ క్యాంపును వినయ్ భాస్కర్ ప్రారంభించి మాట్లాడుతూ ప్రాథమిక దశలోనే బీపీ, షుగర్‌లను గుర్తించి చికిత్స తీసుకోకపోవడం వల్ల దీర్ఘకాలిక రోగాలకు కారణం అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధీరజా, డాక్టర్ దీప్తి, డాక్టర్ పి కీర్తి భారతి, డాక్టర్ వెంకట్ అనిల్ కుమార్ రెడ్డి , అధ్యాపక బందం రిలీఫ్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గండ్రను కలిసిన రజకులు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలోని రజక సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం రజక సంఘం నాయకులు ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్‌తో కలిసి శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిశారు. భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎంపిటిసి చంద్రప్రకాష్ ఎమ్మెల్యేని కోరగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే రూ.5 లక్షల నిధులు మంజూరు చేశారు. ఇదే భవనానికి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యను కోరగా రూ.5లక్షల నిధులు కేటాయించారు. ఆదివారం 10 లక్షల నిధులతో రజక సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ ను గండ్ర దంపతులు చేయనున్నట్లు తెలిపారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్యకు రజక సంఘం నాయకులు ప్రత్యేక కతజ్ఞతలు చేశారు. కమ్యూనిటీ భవనం భూమి పూజ కార్యక్రమానికి రజకులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని నాయకులు నడిగట్టు సాంబయ్య, పైండ్ల రమేష్, కొత్తపల్లి రవి తెలిపారు.

కార్మికుల పరిష్కరించాలి

బీకేఎంయు జాతీయ కార్యవర్గ సభ్యులు వెంకట్రాములు

నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ 19రోజులుగా మధ్యాహ్న భోజన కార్మికులు 9రోజులుగా ఆశా వర్కర్లు 5 రోజులుగా నిరావధికంగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రం వస్తే కాంట్రాక్టు విధానం ఉండదని చెప్పిన ముఖ్యమంత్రి మాటకు కట్టుబడి కాంట్రాక్టు విధానం రద్దు చేసి అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, 26,000 రూపాయల వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .మధ్యాహ్న భోజన కార్మికులకు ఆరు నెలలుగా ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ,శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా గౌరవ వేతనం మూడు వేల రూపాయలు తక్షణమే ఏరియర్స్ తో సహా ఇవ్వాలని ,వంట కోసం గ్యాస్ ఉచితంగా సరఫరా చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కలిగించాలన్నారు,వైద్యఆరోగ్యశాఖలో15సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆశా వర్కర్లను రెగ్యులరైజ్ చేసి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. న్యాయమైన డిమాండ్ల సాధనకోసం కొట్లాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో సమ్మెలు చేసే దౌర్భాగ్య పరిస్థితి రావడం బాధాకరమన్నారు. బెదిరింపులు , నిర్బంధ విధానాలతో సమ్మెలను అణిచివేయాలనుకునే ప్రభుత్వ విధానాలకు స్వస్తి పలికి తక్షణమే చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించి సమ్మెలను విరమింప చేయాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న ఎన్నికలలో మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు.

పందులవ్యాపారిపై చర్యలు తీసుకోవాలి

ఎంపీడీపీవోకు జీపీ కార్మికుల వినతి పత్రం

నవతెలంగాణ-ఆత్మకూర్

గ్రామ పంచాయతీ విధులను నిర్వహిస్తున్న సర్పంచ్ పర్వతగిరి రాజును, పారిశుద్ధ కార్మికులపై అకారణంగా తీవ్ర పదజాలంతో దుర్భాషలాడిన పందుల వ్యాపారి యూనివర్సిటీ ప్రొఫెసర్ దుగ్యాల రమేష్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ కార్మికులు ఎంపీడీవో కు ఫిర్యాదు చేశారు.శుక్రవారం ఆత్మకూరు మండలం కేంద్రంలోని గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామపంచాయతీ నిబంధనల ప్రకారమే పందుల గుడిసె గోడను తొలగిస్తుంటే దుగ్యాల రమేష్ అతని భార్య మీరు అడుక్కుతినేటోళ్లు మీ బ్రతుకులు ఎంత అంటూ చెప్పరాని పదజాలంతో బూతులను దూషించారు. మీరు వెంటనే దుగ్యాల రమేష్ పై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయకుంటే పారిశుద్ధ్య పనులు నిలిపివేస్తామని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డికి తెలిపారు. మూడు సంవత్సరాల నుంచి నోటీసులు ఇచ్చిన కూడా తొలగించకుండా పందులను గ్రామం పై వదలడంతో మహిళలపై దాడి చేస్తున్నాయని గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎన్ని సార్లు చెప్పిన పందుల షెడ్డు తొలగించకుండా పందుల పెంపకం కొనసాగిస్తుండడంతోనే గ్రామపంచాయతీ చట్టప్రకారం పందుల షెడ్డును తొలగించే ప్రయత్నం చేశామని ఎంపీడీఓ కు తెలిపారు.

టెట్‌ను మినహాయిస్తూ ప్రమోషన్లు ఇవ్వాలి

నవతెలంగాణ-హస్నకొండ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయ నియామకాలు, పదోన్నతులకు ఒకటి నుండి ఎనిమిదవ తరగతి బోధించే వారికి టెట్ పరీక్షను తప్పనిసరి చేస్తూ విద్యాహక్కుచట్టం 2010 ననుసరించి ఎన్‌సీటీఈ ద్వారా నిర్దేశించబడినది రాష్ట్ర ప్రభుత్వం 2010 ఆగస్టు 23 నుండి ఉపాధ్యాయ నియామకాలకు టెట్ అర్హతను తప్పనిసరి చేసింది కానీ అంతకు ముందే నియామకమై సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు మాత్రము మినహాయింపునిస్తూ వచ్చింది. 2010 నుండి 2021 వరకు ఎన్ సి టి ఇ నిబంధనల ప్రకారం టెట్ సాధించే అవకాశం ఉన్నపటికీ ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఎన్నడూ పదోన్నతులకు టెట్ పరీక్షను తప్పనిసరి చేయలేదు. టెట్ అర్హత లేకుండానే 2012, 2015 లలో పదోన్నతులు ఇవ్వబడ్డాయి. అందువల్ల 2010 కి ముందు నియామకమైన ఏ ఉపాధ్యాయుడు కూడా టెట్ పరీక్షను రాయలేదు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం 2010 కంటే పూర్వం నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపునిస్తూ పదోన్నతులు యధావిధిగా కొనసాగించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కోర్టు ఉత్తర్వుల మేరకు తప్పనిసరి అయితే ఎన్ సి టి ఇ నుండి ఐదు సం. గడువును కొరాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే ఉపాధ్యాయ బదిలీల సీనియారిటీ జాబితాలో ఉన్న తప్పులను సరి చేయాలని డిమాండ్ చేశారు,కొంతమంది ఉపాధ్యాయుల తమ ర్యాంక్ ల లో తప్పులు జరిగాయని తమ కంటే తక్కువ రేంక వారు మాకంటే ముందు ఉన్నారని గ్రీవెన్స్ లో అర్జి పెట్టుకున్న, జిల్లా విద్యాశాఖ అధికారి ఆఫీస్ లో అర్జీ పెట్టుకున్న సరి చేయలేదని అంటున్నారు కావున జిల్లా విద్యాశాఖాధికారులు సరిచేసి అర్హులైన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్,ప్రత్యేక అహ్వానితులు ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు వి.అజయ్ బాబు,జిల్లా ఉపాధ్యక్షుడు జె.స్వామి,పూర్వ సంపాద కులు బైరీ స్వామి, అశోక్, దినేష్ పాషా తదితరులు పాల్గొన్నారు.

గండ్ర దంపతుల హయాంలోనే అభివృద్ధి : ఎంపీపీ

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి హయంలోనే శాయంపేట మండలం అన్ని రంగాల్లో అభివద్ధి చెందిందని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో శుక్రవారం అయన విలేకరులతో మాట్లాడుతూ పెద్దకొడపాక గ్రామంలో పంచాయతీరాజ్ బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన, విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవం, కొప్పుల నుండి మూలతాల్ల మీదుగా పరకాలకు పిఆర్ రోడ్డు, బ్రిడ్జి పనులకు శంకుస్థాపన, నూర్జహాన్ పల్లి నుండి వసంతపూర్ వరకు, కాట్రపల్లి నుండి రాజుపల్లి వరకు, హుస్సేన్ పల్లె నుండి మైలారం వరకు బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన, ఆరేపల్లి నుండి శాయంపేట బస్టాండ్ కేంద్రం వరకు ఆర్ అండ్ బి రోడ్డు ప్రారంభోత్సవం, ప్రధాన రహదారిలో సెంట్రల్ లైటింగ్ సిస్టం పనులకు శంకుస్థాపన కార్యక్రమాలను ఆదివారం రాష్ట్ర స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ జ్యోతి చేతుల మీదుగా చేస్తారని ఎంపీపీ తెలిపారు. అభివద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు ప్రారంభోత్సవాల కార్యక్రమాలకు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎంపీపీ కోరారు. అనంతరం గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త తుడుం సంధ్యారాణి వెంకటేష్ ల కూతురు ఆశ్రయ ఫంక్షన్కు హాజరై చిన్నారిని ఎంపీపీ ఆశీర్వదించారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, డైరెక్టర్లు శ్యాంసుందర్ రెడ్డి, ప్రకాష్, నాయకులు కిరణ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

అబ్బాయిపాలెంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 52 లక్షల రూపాయల నిధులతో గ్రామంలోని అంతర్గత రోడ్ల అభివద్ధి పనులు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ జినకమణి ఇద్దయ్య అన్నారు. శుక్రవారం అబ్బాయి పాలెం లో సీసీ రోడ్డు పనులను గ్రామ పార్టీ అధ్యక్షులు నా రెడ్డి వెంకట్ రెడ్డి తో కలిసి సిసి రోడ్ల పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మణీ ఇద్దయ్యలు మాట్లాడుతూ ఇటీవల కాలంలో స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యా నాయక్ కషితో గ్రామ అభివద్ధికి 52 లక్షల రూపాయలను నిధులు కేటాయించి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఎస్ డి ఎఫ్ నిధుల నుండి 42 లక్షలు, సి డి ఎఫ్ నిధుల నుండి 5 లక్షలు, ఎన్ ఆర్ ఈజీఎస్ నిధుల నుండి ఐదు లక్షల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంటి కొమ్ము అప్పారెడ్డి, మాజీ సర్పంచ్ జిన్నబిక్షం, మాజీ ఉపసర్పంచ్ జిన్న లచ్చయ్య, వార్డు సభ్యులు కట్ట రవీందర్, చాందినీ షరీఫ్, జిన్నా జంపయ్య, జినక నవీన్, ఉపేంద్ర చారి, హరికిషన్, పోస్టు రమేష్ పాల్గొన్నారు.

రాజ్యాంగంపై జాతీయ సెమినార్‌ను జయప్రదం చేయండి

ఐలు రాష్ట్ర కోశాధికారి వేణుగోపాల్



నవతెలంగాణ-హనుమకొండ

రాజ్యాంగం-ప్రజలు, రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణం-తిరిగి సందర్శన, భారత రాజ్యాంగ చట్టం-సమాఖ్య ప్రభుత్వం, ఏడు దశాబ్దాల సెక్యులరిజం-న్యాయపరమైన వివరణ అనే అంశాలపై తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని సుందరయ్య కళా నిలయంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ తెలంగాణ శాఖ వారు అక్టోబర్ ఒకటిన నిర్వహించే సదస్సుకు న్యాయవాదులు పెద్దఎత్తున హాజరై జయప్రదం ఐలు రాష్ట్ర కోశాధికారి వేణుగోపాల్ పిలుపునిచ్చారు. ఇట్టి సదస్సుకు సంబంధించిన గోడ ప్రతులను శుక్రవారం వ రంగల్ జిల్లా కోర్టు ప్రాంగణంలో ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రధానపాత్ర పోషించే రాజ్యాంగం గురుంచి న్యాయాన్ని రక్షించే న్యాయవాదులు సమగ్రంగా నేర్చుకోవాలని న్యాయశాస్త్రంలో ఉద్దండులైన వారు ఈ సదస్సులో వారి సందేశాన్ని ఇస్తారని తెలిపారు. ప్రారంభ సదస్సులో తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ జనరల్ బి ఎస్ ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షులు బి వినోద్ కుమార్, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వర్‌రావు, రాజ్యసభ సభ్యులు జాన్ బ్రిట్టాస్, తెలంగాణ హై కోర్టు మాజీ జడ్జి జస్టిస్ టి రజనీ, ఒడిస్సా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్ మురళీధర్, ఐలు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు జి వి ద్యాసాగర్‌లు పాల్గొని సందేశాలిస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు అంబరీష్, సత్యనారాయణ రెడ్డి, గడప రమాదేవి, కందికట్ల వీరేష్, మల్లేష్, ఇజ్జగిరి చంద్రశేఖర్, రాజేంద్ర ప్రసాద్, సాయిని నరేందర్, రాచకొండ ప్రవీణ్, మర్రి రాజు, ఎగ్గడి సుందర్ రామ్, దండు మోహన్, రాధిక, రాజ్ కుమార్, పూజ, తానియా, తదతరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చల్లా





నవతెలంగాణ-నడికూడ

మండలంలోని వెంకటేశ్వర్లపల్లి, నార్లపూర్, చర్లపల్లి, పులిగిళ్ళ గ్రామాలలో పర్యటించిన పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి. పర్యటనలో భాగంగా గ్రామంలో రూ.4 కోట్ల 10లక్షలతో వేంకటేశ్వర్లపల్లి నుంచి నార్లాపూర్, వేంకటేశ్వర్లపల్లి నుంచి మల్లిపల్లి గూడెం, వేంకటేశ్వర్లపల్లి నుంచి నర్సింగపురం వరకు నూతన బిటిరోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. నార్లాపూర్ గ్రామంలో రూ. 25 కోట్లతో నార్లపూ ర్ నుంచి పరకాల వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులు, 18కోట్ల 52 లక్షలతో పెద్దవాగుపై చెక్ డ్యామ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన మహిళల కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి మహిళలతో మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కుట్టుమిషన్లలో శిక్షణ పొందిన మహిళకు నియోజకవర్గంలోని కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో ఉపాధి కల్పిస్తామని వెల్లడించారు. అనంతరం చర్లపల్లి నుండి మల్లిపల్లి గూడెం వరకు నూతన రోడ్డు, బ్రిడ్జి నిర్మాణ పనులకు శంఖుస్థాపన, అలాగే గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా భవనం, పల్లెదవాఖానని ప్రారంభించారు. పులిగిళ్ళ గ్రామంలో రూ.2కోట్ల 90 లక్షలతో పులిగిళ్ల నుంచి చౌటుపర్తి రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసి గ్రామంలో రూ.20లక్షల తో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనా న్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే వచ్చే ఎన్నికల్లో విజయానికి సోపా నాలని పేర్కొన్నారు. కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేస్తే మురిగిపోతుందని, అధికారంలోకి వస్తే రాష్ట్రప్రజలు ఆగమవుతారని, తెలంగాణ రాకముందు పడిన కష్టాలు మళ్ళీ పునరావతం కాకుండా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే ప్రజలకు సూ చించారు.

తెలంగాణ రాకముందు వ్యవసాయానికి కరెంటు, సాగు, తాగునీరు, పనులు లేక పస్తులు ఉండలేక జీవనోపాధి కోసం వలసలు వెళ్లిన పరిస్థితిని ఆయన గుర్తు చేశారు. కానీ, తెలంగాణ సాధించాక ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో నేడు 24 గంటలు కరెంటు, సాగు, తాగునీరు, ఉపాధి కల్పిస్తూ తొమ్మిది ఏళ్లుగా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివద్ధికి, సంక్షేమానికి కషి చేస్తున్నారన్నారు. దేవాదుల కాలేశ్వరం ప్రాజెక్టులతో ప్రతి ఎకరానికి రెండు పంటలకు సాగునీరు అందిస్తూ రైతులను రాజును చేశారని తెలిపారు. దీంతోవలస వెళ్లిన ప్రజలు తిరిగి వచ్చి సంతోషంగా జీవనం సాగిస్తున్నారని దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలన్నారు. ఎన్నికల ముందు ఊకదం పుడు ఉపన్యాసాలు, అమలుకు నోచుకోని హామీలు ఇస్తూ గ్రామాలలో ప్రచారం కోసం వచ్చే పార్టీలను తమ పాలనలో తెలంగాణకు ఏమీ ఓరుగపెట్టారో చెప్పాలని నిలదీయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, జడ్పిటిసి కోడపాక సుమలత కరుణాకర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు తిప్పర్తి సాంబశివరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బొల్లారం అనిల్, సమన్వయ కమిటీ సభ్యులు జైపాల్ రెడ్డి,నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రతాప్ రెడ్డి, సర్పంచులు చాడ తిరుపతిరెడ్డి, పాలకుర్తి సదానందం, నీల సమ్మయ్య, వంగలక్ష్మీ రాజేందర్, పిఎసిఎస్ చైర్మన్ లింగమూర్తి, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రయాణికులు సమస్యలపై శనివారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తోరూర్ ఆర్టిసి డిపో మేనేజర్ పరిమళ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తోరూర్ ఆర్టిసి డిపో పరిధిలోని ప్రయాణికులు తమ సమస్యలపై ఫోన్ ద్వారా వివరించాలని కోరారు. తమ సమస్యలపై ఫిర్యాదు చేసినచో పరిష్కరించేందుకు కషి చేస్తామని, ఈ అవకాశాన్ని ప్రజలు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వినాయక మండపాల వద్ద అన్నదానం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని మునిగలవీడు గ్రామంలోనీ తూర్పు బజార్లో గంగాభవాని యూత్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తొరూరు సిఐ ఎంబర్తి సత్యనారాయణ స్థానిక సర్పంచ్ నల్లని నవీన్ రావు ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్ తెలిపారు శుక్రవారం ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాల వద్ద కొన్ని గ్రామాలలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు అన్ని దానాలలో కెల్లా అన్న దానమే గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లాని ప్రవీణ్ రావు. దేశబోయిన శ్రీశైలం ఉగ్గ దేవేందర్, జడల రఘు గంగాభవాని యూత్ అధ్యక్షుడు తూప్పతూరి నాగన్న, గంగాభవాని యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-నెల్లికుదురు

అంగన్వాడీ టీచర్ ఆయాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు పద్మ వెంకటలక్ష్మి రాజమ్మ మాధవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం నాటికి 19వ రోజు చేరుకున్న సందర్భంగా భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా డిమాండ్స్ పరిష్కరించాలని కోరుతూ నేటికీ 19 రోజులు చేరుకున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమని అన్నారు మేము గత కొన్ని సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు పడుతూ చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటూ జీవనం కడుగుతున్నామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి మమ్ములను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి మాకు రావాల్సిన బెనిఫిట్స్ అందించేందుకు ప్రభుత్వం కషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో అనిలా ఏకలక్ష్మి సత్తెమ్మ హిమబిందు శారద కనకధార పుష్పలత ఆయాలు భయమా లింగమ్మ జ్యోతి మంగిలి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది



నవతెలంగాణ-పెద్దవంగర

అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని హై స్కూల్ అడ్డయూత్ ఆధ్వర్యంలోని వినాయక మండపం వద్ద సురేష్ -పారిజాత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం కార్యక్రమం చేపట్టారు.

ప్రతీ జేవీవీ కార్యకర్త సామాజిక వైద్యుడుగా మారాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రతి ఏవివి కార్యకర్త సామాజిక వైద్యుడుగా మారాలని ప్రముఖ వైద్యుడు డాక్టర్ బానోత్ నెహ్రూ రాథోడ్ అన్నారు. శుక్రవారం జన విజ్ఞాన వేదిక మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక పెన్షనర్స్ భవన్లో మైస నాగయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ వైద్యులు డాక్టర్ బానోత్ నెహ్రూ రాథోడ్ మాట్లాడుతూ ప్రతి జెవివి కార్యకర్త సామాజిక అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండి, పరిష్కారాంశాలపై దృష్టిపెట్టాలని, హేతుబద్ధమైన ఆలోచన విధానాన్ని కలిగి ఉండి, ప్రజలలో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించడంలో ముందుండాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్ మాట్లాడుతూ హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ మరణించడం శాస్త్రీయ సమాజానికి తీరంలోటని విచారణ వ్యక్తం చేస్తూ వారికి ఘన నివాళులర్పించారు.ఈ మధ్యకాలంలో జెవివి జిల్లా కోశాధికారి సాహితి శ్రీనివాస్ ఆంగ్ల విభాగం నుండి గౌరవ డాక్టరేట్ ను తీసుకున్న సందర్భంగా, జిల్లా ఉపాధ్యక్షురాలు నాగనబోయిన స్వప్న హెడ్మాస్టర్ గా పదోన్నతిని పొందిన సందర్భంగా, ఇటీవలి కాలంలో సేవారంగంలో గౌరవ డాక్టరేట్ పొందిన జిల్లా ఉపాధ్యక్షులు చిర్రా ఏకాంతం గౌడ్ కి,జిల్లా కల్చరర్ కన్వీనర్ జక్కి నాగేశ్వర్ జిల్లా వ్యాయామఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన సందర్భంగా, వీరి సేవలు భవిష్యత్తులో సమాజానికి మరింత విస్తత పరచాలని ఘనంగా అభినందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ ప్రతాపని మంగపతి రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రంరెడ్డి ఉమాదేవి, మహబూబాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు బండి నరేందర్ రెడ్డి, తేలుకుంట్ల సునీత, ఇమ్మడి సునీత, జిల్లా బాధ్యులు జంపాల యాకయ్య ,వెంపటి విజయరాజు, యస్.బాలాజీ,దర్గయ్య కురవి మండల బాధ్యులు రాధారపు సునీత తదితరులు పాల్గొన్నారు.

పేద బిడ్డల అభివృద్ధికి కృషి చేయాలి



నవతెలంగాణ-తొర్రూరు

పేద బిడ్డల విద్యాభివద్ధికి ప్రధానోపాధ్యాయులు కషి చేయాలని ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గొడిశాల నగేష్ తెలిపారు. ఇటీవల హెచ్ఎంలుగా పదోన్నతులు పొందిన ఏ. విజయ్ కుమార్ (చిట్యాల ఉన్నత పాఠశాల), ఏ. శ్రీనివాస్ రెడ్డి(నిజామాబాద్ జిల్లా గోన్ గొప్పుల యూపీఎస్), వై. నర్సిరెడ్డి (నిజామాబాద్ జిల్లా చల్లగరిగే హై స్కూల్) లను ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమ కోఆర్డినేటర్ రాయిపల్లి యాకయ్య పర్యవేక్షణలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో నవీన్ మాట్లాడారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులకు బదిలీలు, పదోన్నతులు సహజమేనని, ఏ ప్రాంతంలో పనిచేసినా మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు.

అనంతరం హెచ్ఎం విజయ్ కుమార్ కుమారుడు అభిరామ్ ఎంబీబీఎస్ సీటు సాధించగా ఆ విద్యార్థిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో వా లీబాల్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి శంకర్, కోశాధికారి ఫణీంద్ర, సలహాదా రులు ఉపేందర్‌రెడ్డి, జోగు వెంకన్న, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు గండి సతీష్, చెడుపాక ఐలయ్య అసోసియేషన్ సభ్యులు ఊడుగుల మధుకర్, కొమ్మనబోయిన వెంకన్న, రంజాన్, ఆడెపు రవికుమార్, దర్గా హుస్సేన్, మధుసూదన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గొడిశాల రఘు, రాపాక విజయ్, గుర్రం వెంకన్న, గొట్టిముక్కుల శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సురేందర్, లింగమూర్తి, వేల్పుల వెంకటయ్య, వెంకటేశ్వర్లు, రవీందర్, లక్ష్మయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన వేతనాలను వెంటనే అమలు చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మంద శ్రీకాంత్

నవతెలంగాణ-డెస్క్

రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలను వెంటనే అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మంద శ్రీకాంత్ అన్నారు .శుక్రవారం పరకాల పట్టణంలోని స్థానిక అమరధామం నుండి బస్టాండ్ మీదుగా ర్యాలీగా స్థానిక అంబేద్కర్ సెంటర్ చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులకు పెంచిన వేతనాలను నేటికీ అమలు చేయక పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి మధ్యాహ్న భోజన కార్మికు లను అన్ని విధాలుగా వసతులు కల్పిస్తానని ,జీతాలను పెంచి నేటికీ ఇవ్వకపో వడంలో అంతర్యం ఏమిటో అని అన్నారు. ఇప్పటికే పెండింగ్ బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పద్ధతి మార్చుకొని మధ్యా హ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలను వెంటనే అమలు పరచాలని ,వారికి మౌలిక సౌకర్యాలతో పాటు పిఎఫ్, బ్యాంకు రుణాలను అందజేయాలని అన్నారు. పెంచిన వేతనాలతో పాటు పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించని పక్షంలో కార్మికుల పక్షాన నిలబడి ప్రభుత్వం మెడలు వంచైనా కార్మికుల న్యాయం కోసం పోరాడుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కళ్యాణ్ ,శ్రీకాంత్ ,ప్రశాంత్, మధ్యాహ్న భోజన కార్మిక మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలపై స్పందించాలి

నవతెలంగాణ-నర్సింహులపేట

గత 19 రోజుల నుండి అంగన్వాడీల చేపడుతున్న నిరవధిక సమ్మె చేస్తున్న ఈ ప్రభుత్వం ఇంతవరకు పట్టించుకోవడం లేదని అంగన్వాడీల సంఘం అధ్యక్షురాలు సంపేట లలిత అన్నారు శుక్రవారం అంగన్వాడి ఉద్యోగులు, అంగనవాడి ఆయాలు అందరూ కలిసి ఎంపీపీ టేకుల సుశీల దగ్గరికి వెళ్లి బిక్షటన అడిగినారు, అనంతరం మండల కేంద్రంలో ప్రతి షాపుకు తిరిగారు అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి డిమాండ్లపై చర్చలు జరపాలని అన్నారు ప్రభుత్వంలో ఎందుకు స్పందన రావడంలేదని, అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమ్మె చేపడుతున్న అంగన్వాడీలతో చర్చలు జరిపి అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత తో పాటు, కనీస వేతనం, గ్రావిటీ, పెన్షన్ విధానాన్ని అమలుపరిచి అంగన్వాడీలకు పని భారం తగ్గించాలని ఆయన ప్రభుత్వాన్ని వాళ్ల కోరారు ఈ కార్యక్రమంలో, శ్రావణి, టేకుల సరిత, సరోజన, చంద్రకళ, విజయ, చంద్రమ్మ, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రెజ్లింగ్‌లో విద్యార్థులకు పతకాలు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

ఈనెల 24 న జేఎన్ఎస్ హనుమకొండ , జిల్లా పరిషత్ హై స్కూల్ తొర్రూరులో జరిగిన ఎస్‌జిఎఫ్ అండర్ 17 అండర్ 14 తెలంగాణ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ క్రీడోత్సవాలలో జెడ్ పీ హెచ్ఎస్ కల్వల పాఠశాల విద్యార్థులు అండర్ 17 లో రెండు సిల్వర్ పథకాలు అండర్ 14 విభాగంలో మూడు సిల్వర్ పథకాలు ఒక కాంస్య పథకం సాధించారు. అండర్ 17 విభాగంలో బి చరణ్ 60 కేజీల విభాగంలో బి .సింధు నలభై మూడు కేజీల విభాగంలో సిల్వర్ మెడల్స్ సాధించారు. అండర్ 14 విభాగంలో జే బన్నీ 62 కేజీల విభాగంలో బీ శైలజ 30 కేజీల విభాగంలో డి హారిని 39 కేజీల విభాగంలో సిల్వర్ పథకాలు సాధించారు మరియు ఏ పద్మ 36 కేజీల విభాగంలో కాంస్య పథకం సాధించాడు. వీరిని గ్రామ సర్పంచ్ గంటా సంజీవరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్, సీనియర్ ఉపాధ్యాయులు చీకటి వెంకట్రా%శీ%నర్సయ్య, వ్యాయామ ఉపాధ్యాయురాలు బి జ్యోతి , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

పోషక ఆహారంపై అవగాహన కల్పించాలి

చైర్మన్ రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

గర్భిణీలో బాలింతలు పిల్లలకు ఎస్ హెచ్ జి సభ్యుల కు పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని మున్సిపల్ మెప్మా ఆర్పి లకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి సూచించారు శుక్రవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన పోషణ మాసోత్సవం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి మాట్లాడారు పోషణ్ అభియాన్ పోషణ మాస కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలకు, పిల్లలకు ఎస్‌హెచ్‌జీ సంఘ సభ్యులకు పోషక ఆహారం పై అవగాహన కల్పించాలని మెప్మా ఆర్పీలకు సూచించారు.

మేరీ మాటి- మేరా దేశ్ కార్యక్రమం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

అమరుల త్యాగాలకు గుర్తుగా తపాలా శాఖ ఆధ్వర్యంలో మండలంలోని, అమ్మాపురం గ్రామంలో మేరి మాటి- మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అమరవీరులైన స్వాతంత్ర్య సమరయోధులు క్రీస్తు శేషులు పబ్బోజు వీరభద్రా చారి కుటుంబ సభ్యులతో ఈ మేరి మాటి- మేరా దేశ్ కార్యక్రమం మేళా తాళాలతో అట్టహాసంగా మట్టి కా నమన్ వీరోన్ కా వందన్, అమత కలశయాత్ర చేపట్టడం జరిగింది.ఈ యం.యం.యం.డి యాత్ర లో గ్రామ పెద్దలు పంజాల యాకసోములు, కొమిరెల్లి సమ్మిరెడ్డి, గట్టు యాకయ్య, కిన్నెర రమేష్, మార్క శ్రీనివాస్ మరియు యస్. కష్ణమూర్తి యస్.పి.యం తొర్రుర్ యస్.వొ, డి. సైదులు యం. వో, బి.బాల కష్ణ యం.వో, కిన్నెర యాకయ్య బి.పి.యం అమ్మపురం మరియు తొర్రూర్ ఉప తపాల కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారని లావూరి సైదా, తెలిపారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-గార్ల

మధ్యాహ్న భోజన కార్మికులకు సీఎం కేసీఆర్ పెంచిన 2 వేల రూపాయల వేతనాన్ని తక్షణమే చెల్లించి జీవో నెంబర్ 8 ని అమలు చేయాలని రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక విద్య వనరుల కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సమ్మె శుక్రవారం రెండవ రోజుకు చేరుకున్న సందర్భంగా సంఘీభావం తెలిపి మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికుల కు గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించి, గ్యాస్ సబ్సిడీ,ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. సంఘిబావం తెలిపిన వారిలో సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, నాయకురాలు లు పద్మ,విజయలక్ష్మి,భూతమ్మ,ముత్తమ్మ తదితరులు ఉన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

నవతెలంగాణ-నర్సింహులపేట

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడుతాయని ఎంపీపీ టేకుల సుశీల యాదగిరిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జోనల్ స్థాయి క్రీడా పోటీలను ఎంపీపీ టేకుల సుశీల యాదగిరి రెడ్డి ప్రారంభించారు. ఎస్జిఎఫ్ 67వ జోనల్ క్రీడా పోటీల సెలక్షన్ లలో భాగంగా కబడ్డీ, కో-కో, వాలీబాల్ అండర్ 14, అండర్ 17 పోటీలో ఎంపికైన విద్యార్థులకు జిల్లాస్థాయి క్రీడా పోటీలను ఎంపిక చేయనున్నారు. మూడు మండలాలు చిన్నగూడూరు, మరిపెడ, నర్సింహులపేట మండలాల విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొననున్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేముల రజిత రామ్ రెడ్డి, తాహసిల్దార్ వివేక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ రావు, వివిధ పాఠశాలలకు చెందిన పీఈటీలు జ్యోతి, పుష్పలీల, పద్మావతి, రవీందర్ రెడ్డి, అలవాల శ్రీనివాస్, రాజకుమారి, వెంకన్న, వీరభద్రయ్య, రాంబాబు, సుమన్, మల్లయ్య, రవీందర్, సునీత, విజేత తదితరులు పాల్గొన్నారు.